RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 138 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శుక్రవారం 21 -11 - 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 138 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Friday,November,21,2025 | PAGES : 8 RS : 4 /- |




ప్రధాని మోదీ ప్రసంగాన్ని మెచ్చుకున్న

## కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్

- థరూర్ తీరుపై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర విమర్శలు
- బీజేపీ వ్యూహాలు నచ్చితే కాంగ్రెస్‌ను వీడాలన్న సందీప్ దీక్షిత్
- మోదీ ప్రసంగంలో పొగడటానికి ఏముందని ప్రశ్నించిన సుప్రియా శ్రీనతే
- గతంలోనూ పలుమార్లు మోదీని ప్రశంసించి థరూర్

ఢిల్లీ,:ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసించిన కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ మరోసారి సొంత పార్టీ నేతల నుంచే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. రామ్‌నాథ్ గోయెంకా స్మారకోపన్యాసంలో ప్రధాని ప్రసంగాన్ని మెచ్చుకోవడం కాంగ్రెస్‌లో తీవ్ర దుమారంరేపింది. బీజేపీ వ్యూహాలే ఉత్తమని భావిస్తే, ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని పార్టీ నేత సందీప్ దీక్షిత్ ఘాటుగా ప్రశ్నించారు.




బీహార్ సీఎంగా నితీశ్

## ప్రమాణం

27మంది మంత్రులు కూడా ప్రమాణం

ప్రమాణం చేయించిన గవర్నర్

హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు



పాట్నా,నవంబర్ 20 : బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురు వారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడీయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గా లు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.




బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతి, గవర్నర్లకు

## కాలపరిమితి లేదు

సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు

ఢిల్లీ,:రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపేందుకు ఎలాంటి కాలపరిమితి నిర్దేశించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, బిల్లుల ఆమోదంలో గవర్నర్లు అనవసరంగా, అంతులేని జాప్యం చేస్తే న్యాయస్థానాలు జోక్యం చేసు కోవచ్చని, నిర్ణీత సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించవ చ్చని తేల్చిచెప్పింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 ప్రకారం రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము చేసిన రిఫరెన్స్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం తన అభిప్రాయాన్ని వెల్లడించింది. గవర్నర్ నిర్ణయం తీసుకోకపోతే, కోర్టులేబిల్లుకు ఆమోదం తెలిపినట్లుగా భావించే"డీమ్డ్ అసెంట్" అనే భావన రాజ్యాంగ స్ఫూర్తికి, అధికారాల విభజన సిద్ధాం తానికి విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది.




ఏ క్షణమైనా ఎన్నికల

## నోటిఫికేషన్

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సన్నాహాలు ప్రారంభించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల సవరణకు ప్రత్యేక కార్యా చరణ ప్రకటించింది. ఈ కార్యాచరణ నవంబర్ 20 నుంచి 23 వరకు నాలుగు రోజుల పాటు జరిగేలా షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈలోపుల ఓటర్ల జాబితాల్లో లోపాలను సరిచేసి, కొత్త ఓటర్లను చేర్చి .. పారదర్శకమైన ఓటర్ల జాబితాను రెడీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఈ ప్రకటనతో పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ రెండో వారంలో నిర్వహించడానికి ప్రక్రియ ప్రారంభించినట్లయింది.



గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు

## విధించలేం

గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం

సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు

న్యూఢిల్లీ,నవంబర్20: గవర్నర్,రాష్ట్రపతి అధికారా లపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది.



దేశవ్యాప్తంగా సన్నబియ్యం

## పంపిణీ

కేంద్రమంత్రికి సిఎం రేవంత్ సూచన

పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి

హైదరాబాద్,తెలంగాణ దిశ : దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగ దారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరిం చారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలిం చాలని కేంద్రమంత్రి కోరారు.



కేటీఆర్ కు

## బిగ్ షాక్..

రేవంత్ పంతం నెరవేరింది

హైదరాబాద్,తెలంగాణ దిశ :తెలంగాణలో జూబ్లీహిల్స్ ఎన్నికల తర్వాత రాజకీయ పరిణామాలు అత్యంత వేగంగా మారిపోతున్నాయి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపరంగా కనివిని ఎరగని స్థాయిలో నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇక ప్రత్యర్థులను కూడా అదే స్థాయిలో ఆడుకుంటున్నారు. అధిష్టానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రేవంత్ రెడ్డి దూకుడుగా వెళ్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవడం.. గులాబీ పార్టీకి కంచుకోటగా ఉన్న స్థానంలో మూడు రంగుల జెండాను ఎగరవేయడంతో అధిష్టానం రేవంత్ రెడ్డి స్థాయిని గుర్తించింది. అతడికి అన్ని విషయాలలో పూర్తి స్వాతంత్రాన్ని ఇచ్చింది. వచ్చిన అవకాశాలను రేవంత్ రెడ్డి సద్వినియోగం చేసుకునేందుకు అడుగులు వేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంకేటీఆర్ వర్సెస్ రేవంత్ రెడ్డి అన్నట్టుగా సాగింది. కేటీఆర్ విమర్శలుచేస్తే దానికి ప్రతిగా రేవంత్ రెడ్డి బదులిచ్చారు. ఒక రకంగా వీరిద్దరూ ఎన్నికల్లో పోటీ పడుతున్నట్టుగా సంకేతాలు ఇచ్చారు. నవీన్ యాదవ్ గెలుపును రేవంత్ రెడ్డి సవాల్గా తీసుకుంటే.. కేటీఆర్ సునీత గెలుపును ఛాలెంజ్ గా తీసుకున్నారు. అంతిమంగా మాత్రం రేవంత్ రెడ్డి నవీన్ యాదవ్ గెలుపు రూపంలో కేటీఆర్ మీద పై చేయి సాధించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత రేవంత్ రెడ్డి ఆగడం లేదు.. పాలనపరంగా వేగంగా అడుగులు వేస్తున్న ఆయన.. మిగతా విషయాల్లో కూడా అదే దూకుడు కొనసాగిస్తున్నారు.

స్థానిక ఎన్నికల ముందు

ప్రభుత్వం కుట్ర

మండిపడ్డ బిఆర్ఎస్

నేతలు వేముల

హైదరాబాద్,తెలంగాణ దిశ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీని కట్టడి చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్‌లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బీజేపీలు కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లామైంది.



కెటిఆర్‌పై రాజకీయ

## కక్షసాధింపు

# టిడబ్ల్యూజేఎఫ్ తో బసవపున్నయ్యకు సంబంధం లేదు..

## - ఫెడరేషన్ నుంచి అతన్ని తొలగించాం - ఫెడరేషన్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు




**హైదరాబాద్, నవంబర్ 20, (తెలంగాణ దిశ) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)తో బసవపున్నయ్య అనే వ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడినందున ఆయనను ఫెడరేషన్ నుంచి తొలగించడం జరిగిందని అన్నారు. ఈనెల 15న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దాదాపు 30 జిల్లాల నుంచి 130 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, సంఘం వ్యవస్థాపక సభ్యులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బసవపున్నయ్యను ఫెడరేషన్ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారని ఆయన తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ఎం. పద్మనాభ రావులతో కలిసి పలు విషయాలను వెల్లడించారు. గత పదేళ్లుగా సంఘానికి వచ్చిన సభ్యత్వ రుసుం ఎంతో చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ సంఘాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బసవ పున్నయ్య ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసి ఆయనను ఫెడరేషన్ నుండి తొలగించినట్లు తెలిపారు. ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు బసవపున్నయ్యకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవ ఆమోదంతో ఏర్పడిన ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ అనుమతి లేకుండా బసవపున్నయ్య గానీ, ఇతరులు గానీ ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని అన్నారు.

అంతే కాకుండా రాష్ట్ర కమిటీ రద్దయిందని, మళ్ళీ రాష్ట్ర మహాసభ జరిగేంత వరకు రాష్ట్ర కార్యవర్గం ఉండదని అన్నారు. ఎవరికీ ఎలాంటి పదవులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. సంఘం కార్యకలాపాలు అనగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో సభ్యత్వ నమోదు, మహాసభలు, ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కమిటీ రద్దయినప్పటికీ కొందరు తమ పదవులను ఇంకా వాడుకుంటూ, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుస్తుందని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫెడరేషన్ పేరుతో కార్యక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలు

రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించడం జరిగిందన్నారు. అదే విధంగా ఇటీవల పలు జిల్లాల్లో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, వ్యవస్థాపక సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలన్నీ యధావిధిగా కొనసాగుతాయని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంప్రకటించిందని మామిడి సోమయ్య తెలిపారు. ఫెడరేషన్ సభ్యులు, ఇతర జర్నలిస్టులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఫెడరేషన్ సంఘానికి ఇంకా తానే ప్రధాన కార్యదర్శినంటూ తిరుగుతున్న బసవపున్నయ్యచెప్పేమాయ మాటలు నమ్మి జర్నలిస్టులు మోసపోవ ద్దని సూచించారు. ఆయననిర్వహించే కార్యక్రమాలు కేవలం ఆయన పనిచేస్తున్న నవతెలంగాణ పత్రికకు సంబంధించినవి మాత్రమేనన్నారు. ఫెడరేషన్‌కు ఎలాంటి సంబంధం లేదనిఆయన స్పష్టం చేశారు.

ఫెడరేషన్ ను కేవలం నవతెలంగాణ పత్రిక జర్నలిస్టులకే పరిమితం చేసి,ఆపత్రిక ప్లాంట్ యూనియన్ గా మార్చి తన సొంతం చేసుకోవాలని చూస్తున్నా రని,ఈ కుట్రలను ఫెడరేషన్ సభ్యులంతా తిప్పికొట్టాలని ఆయనపిలుపు నిచ్చారు. సంఘం నుంచి బహిష్కరణకు గురైన బసవపున్నయ్య,పిల్లి రాంచందర్ లు రేపు రాష్ట్రవ్యాపితంగా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికిపిలుపు ఇవ్వడం చట్టవిరుద్ధమని అన్నారు. కేవలం తమ ఉనికిని చాటుకునేందుకు బసవపున్నయ్య వేరు కుంపటి పెట్టి సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆయనచేస్తున్న కార్యక్రమాలకు గానీ, సమావేశాలకు గానీ టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం లేదని, సంఘం సభ్యులు ఎవరు కూడా ఆయన సొంత కార్యక్రమాలకు వెళ్ళవద్దని మామిడి సోమయ్య కోరారు.



## అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్, నవంబర్ 20, (తెలంగాణ దిశ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 35 మంది లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారి ప్రత్యేక చొరవతో మంజూరైన సుమారు రూ. 11.50 లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నేతలు లబ్ధిదారులకు అందజేశారు. చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఎమ్మెల్యే వివేకానంద్ ఆదుకుంటారని అన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కెఎం. గౌరీష్, జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ విజయ్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు చీరల పంపిణీ



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం నుంచి పంపిణీ చేయబడిన రెండేసి చీరలను గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సి. ఉమాగౌరీ చేతులమీదుగా అందజేశారు. ప్రతి సంవత్సరం ఆశా కార్యకర్తల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే చీరలను ఈ ఏడాది కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఆశా కార్యకర్తలు గ్రామీణ, పట్టణ ఆరోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలకు మనః పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, జిల్లా పబ్లిక్ హెల్త్ నోడల్ ఆఫీసర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

– (మేడ్చల్ జిల్లా ప్రతినిధి, తెలంగాణ దిశ)

# స్టేడియం ల్యాండ్ డిజిటల్.. సర్వే 22 సంవత్సరాల పోరాటం ఫలితం : తాడూరి గగన్ కుమార్







**ఏఎస్ రావునగర్, నవంబర్ 20, (తెలంగాణ దిశ) :** స్టేడియం స్థలం మార్కింగ్ కోసం గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు డిజిటల్ సర్వే నిర్వహించారు. కాప్రా మండలం డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 199/1 జమ్మిగడ్డలో స్టేడియం కోసం గత ప్రభుత్వం 12 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. స్టేడియం భూమి విషయంలో కొందరు కోర్టుకు వెళ్లడంతో గత 22 సంవత్సరాలుగా 2003 నుంచి జిల్లా కోర్టులో కేసు కొనసాగింది. ఈ స్థలం విషయంలో ఒరిజినల్ సూట్ ఆగస్టు 2023 సంవత్సరంలో, అప్పీల్ సూట్ గత నవంబర్ 13న జిల్లా కోర్టులో మరోసారి చిలకమ్మా అండ్ అదర్స్ పిటిషన్ డిస్మిస్ కావడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా రెవెన్యూ అధికారులు డిఐ సత్య, మండల సర్వేయర్ మహేందర్, ఆర్ సత్యనారాయణ, కాప్రా టౌన్ ప్లానింగ్ విభాగం డీసీపీ కృష్ణమోహన్, ఇంజనీరింగ్ విభాగం డిఈ బాలకృష్ణ, ఏఈఈ అభిషేక్ తదితరులు డిజిటల్ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ప్రశాంతంగా కొనసాగేందుకు హైడ్రా, కుషాయిగూడ, జవహర్ నగర్ పోలీస్ అధికార యంత్రాంగ భాగస్వామ్యమయ్యారు. తొందరలోనే డిజిటల్ సర్వే రిపోర్ట్ ఆధారంగా కాప్రా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా శాశ్వత కాంపౌండ్ వాల్ పనులు మొదలు ప్రారంభించనున్నారు.

ఈ సందర్భంగా జమ్మిగడ్డ స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి రక్షణలో భాగంగా ఈ భూమిని కాపాడేందుకు 22 సంవత్సరాల కాలంగా సాగిన తన పోరాటం ఫలించిందన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేసిన హైడ్రాలోఫిర్యాదు మేరకు రెవెన్యూ, మున్సిపల్ అధికార సిబ్బంది గత రెండురోజుల క్రితం మండల సర్వే చేసారని ఆయన తెలిపారు. స్టేడియం స్థలంలోప్రస్తుతంమిగిలి ఉన్న 09ఎకరాల 22గంటల స్థలానికి కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి గురువారంసరిహద్దులను నిర్ణయించారని తెలిపారు. స్టేడియంస్థలం సమస్య పరిష్కారంకోసం చేసిన పోరాటం ఫలించటంతో సంతోషం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి అండగా నిలిచిన మీడియాకు, కేసులో సహకరించిన న్యాయవాదులు, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, కొంత మంది రాజకీయ నాయకులకు, ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం జమ్మిగడ్డ ప్రజలకు అంకితం చేసినట్లు ఆయన తెలిపారు.

# మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ





**కుషాయిగూడ, నవంబర్ 20, (తెలంగాణ దిశ):** మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం గురువారం కుషాయిగూడ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు. మిత్ర మండలి అధ్యక్ష కార్యదర్శులు గురుమంచి అశోక్ చారి, వరగంటి హనుమంతు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంజాల శ్రీనివాస్ గౌడ్, కాసుల సురేష్ గౌడ్, గుంటి ఆంజనేయులు యాదవ్, గురుమంచి వేణుచారి, నాలచర్ల జనార్ధన్, సుబ్బారావు, సుదర్శన్, మధ్య రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల పోరాటానికి అండగా ఉంటా

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, నవంబర్ 20, (తెలంగాణ దిశ) :** కులవృత్తుల పరిరక్షణలో నాయి బ్రాహ్మణులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారంలో ఐకమత్యంగా ఉండాలన్నారు. గురువారం నియోజకవర్గానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.

ఈసందర్భంగా విచ్చల విడిగా కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటుతో ఉనికిని కోల్పోతున్న నాయి బ్రాహ్మణ కులవృత్తిని కాపాడాలని కోరారు. అన్య కులస్తులు సెలూన్ల ఏర్పాటుతో సెలూన్ల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు నాయీ చీఫ్ సెక్రటరీ వివిఎస్ఆర్. వెంకట్ నాయీ చైర్మన్ గడ్డం రవీందర్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ





**ఏఎస్ రావునగర్, నవంబర్ 20, (తెలంగాణ దిశ) :** వాసవి మిత్ర మండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా మందిర్ ప్రాంగణంలో గురువారం అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు . అనంతరం కుషాయిగూడకు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి, పడకంటి కమలమ్మలకు ఈ నెల పెన్షన్ కింద రూ. వెయ్యి చొప్పున నలుగురికి అంద జేశారు.

ఈ కార్యక్రమంలో వాసవి మిత్ర మండలి జిల్లా అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్త, నిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్త, ఉపాధ్యక్షులు నంగునూరి అశోక్ గుప్త, తాటి శ్రీనివాస్ గుప్త, కార్యదర్శులు బచెల్లి నవీన్ గుప్త, అమర కృష్ణ గుప్త, చందా సంతోష్ గుప్త, కార్యవర్గ సభ్యులు ఉప్పల శ్రీనివాసులు గుప్త, మిర్యాల అరుణ్ కుమార్ గుప్త, రాయికంటి వేణు గుప్త, పెన్నెన్ శెట్టి రమేష్ గుప్త, ఎన్నిశెట్టి రమేష్ గుప్త, సభ్యులు గుప్తా పెద్ది శ్రీనివాస్ గుప్త, చంద్రగిరి తారకేశ్వర్ గుప్త, అర్ధం శ్రీనివాస్ గుప్త, రవ్వ ఈశ్వరరావు గుప్త, బెలిదే భగవాన్ గుప్త, నంబూరి నాగేంద్ర గుప్త, నీల కిషోర్ గుప్త, కూర శ్రీనివాస్ గుప్త, రాయికంటి ముత్యాల గుప్త, రాయికంటి ముత్యాల గుప్త, దిడిగం కైలాసం గుప్త, కారం అనిల్ గుప్త, గట్టు బాలకృష్ణ గుప్త, తాల్లపల్లి అశోక్ గుప్త, గజ్జల రమేష్ గుప్త, విబివి కృష్ణ గుప్త, గట్టు చందు గుప్త, పెద్ది నవీన్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



# జమ్మిగడ్డ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ



**ఏఎస్ రావునగర్, నవంబర్ 20, (తెలంగాణ దిశ) :** జమ్మిగడ్డ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం జమ్మిగడ్డలోని అమావాస్య అన్న ప్రసాద వితరణ మైపిల్ హోమ్ సమీపంలోని గణనాధుని దేవాలయం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మిగడ్డ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఏఎస్ రావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్న ప్రసాద వితరణ గొప్పదని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకాల రాజు, ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ మేదరి రామలింగం, తాటి రవి, రామారపు విజయ్ కుమార్, జిల్లా సురేష్, మేఘ రాజు, గట్టు పరమేష్, జూలకంటి శ్రీధర్, పెద్ది కిషన్, మార్కెట్ వెంకటేష్, పశుపతి పవన్ కుమార్, మోటూరు శ్రీనివాస్, పులిగిల్ల బాల్ లింగం, రెడ్డి శెట్టి శ్రీనివాస్, జమ్మిగడ్డ ఆర్య వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఆలోచనా విధానం మారితే చాలు..!

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో 9 మంది మరణించారు. అనేకమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటం ఆందోళనకర విషయం. క్యూలైన్లలో తోపులాట జరగటం, అదే సమయంలో రెయిలింగ్ విరిగిపోవటం వల్ల ఈ విషాదం జరిగినట్టు సమాచారం. ఘటనాస్థలం నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు అత్యంత భయానకంగా, విషాదకరంగా ఉన్నాయి.మహాకుంభ మేళా తొక్కిసలాట, దిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట తిరుపతి క్యూ లైన్లలో తొక్కిసలాట, ఆర్సీబీ పరేడ్ లో తొక్కిసలాట నుంచి నేటి శ్రీకాకుళంలో జరిగిన ప్రమాదం వరకు.. ఈ ఏడాది అనేక విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఫలితంగా సెలవు దినాల్లో, పండుగ వేళల్లో ఆలయాలు, రద్దీ ప్రాంతాలకు వెళ్లాలంటేనే భయంగా ఉంటోంది. భారీ సమూహం కదలికలు అదుపుతప్పి.. కిందపడిపోయి, ఉక్కిరిబిక్కిరి అవ్వడం వీటి వల్ల ప్రజల్లో భయం పెరుగుతుంది. చిన్న స్థలంలో ఎక్కువ మంది కదిలేందుకు ప్రయత్నిస్తారు. రద్దీ పెరిగిపోతుంది. గందరగోళం తారస్థాయికి చేరుతుంది.పలు అధ్యయనాల ప్రకారం మన దేశంలో 79శాతం తొక్కిసలాటలు మతపరమైన కార్యక్రమాల్లోనే జరుగుతుంటాయి! రద్దీని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా నిర్మించిన కట్టడాలు కూలిపోవడం, బ్యారికెడ్లను సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం, ఎంట్రీ–ఎగ్జిట్ చాలా ఇరుకుగా ఉండటం అనుకున్న దాని కన్నా ఎక్కువ మంది వచ్చినప్పుడు లేదా ఎక్కువ మంది రారు అనుకుని తక్కువ మందికి ఏర్పాట్లు చేసినప్పుడు, మేనేజ్ చేసేందుకు తగిన సిబ్బంది లేనప్పుడు, ఎగ్జిట్ పాయింట్లు ఎక్కువగా లేనప్పుడు. ఎవరైనా తప్పుడు వదంతులు వ్యాపించినప్పుడు. షార్ట్ సర్క్యూట్ , లైటింగ్ సరిగ్గా లేనప్పుడు, మంటలను అదుపుచేసేందుకు సరైన సెటప్ లేనప్పుడు గందరగోళం మొదలవుతుంది. వ్యవస్థలు సరిగ్గా ప్లాన్ చేయనప్పుడు, ప్రతిస్పందన ఆలస్యమైనప్పుడు, రియల్ టైమ్ మానిటరింగ్ లేనప్పుడు. పెద్ద సంఖ్యలో జనం గుమికూడినప్పుడు నియంత్రణను కోల్పోవడం, కొన్ని లోపాలు తొక్కిసలాటకు దారితీస్తున్నాయి. మతపరమైన సెంటిమెంట్లు, క్రమశిక్షణ లేకపోవడం, ఒక్కసారిగా జనం పోటెత్తడం వల్ల జన నియంత్రణ కష్టమవుతుంది. శిక్షణ పొందిన సిబ్బంది కొరత, సమన్వయం లేకపోవడం, సెక్టార్ల వారీగా సరిగ్గా మోహరించకపోవడం వంటివి అత్యవసర ప్రతిస్పందన ప్రయత్నాలను అడ్డుకుంటాయి. ఇరుకైన దారులు, బలహీనమైన వంతెనలు, అక్రమ ఆక్రమణలు వంటి అడ్డంకులను సృష్టించి, జనం ఒక్కసారిగా పోటెత్తడానికి దారితీస్తాయి. రియల్ టైమ్ క్రౌడ్ అనలిటిక్స్, జీపీఎస్ ట్రాకింగ్, ఏఐ ఆధారిత జన నియంత్రణ వ్యవస్థలు లేకపోవడం వల్ల సంక్షోభ ప్రతిస్పందన ఆలస్యం అవుతుంది చాలా మంది భక్తులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీని కారణంగా పర్యవేక్షణ లేని జన ప్రవాహం పెరిగి, సామర్థ్యం మించిపోయే సమస్యలు వస్తున్నాయి. తొక్కిసలాట వంటి ఘటనలను నివారించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ డీఎంఏ) పలు మార్గదర్శకాలను తెలియజేసింది. జన అంచనా, నిర్వహణ: అధికారులు ఆశించిన జన సమూహం పరిమాణాన్ని అంచనా వేయాలి, ప్రవేశ ద్వారాలను నియంత్రించాలి, పాదచారుల రద్దీని క్రమబద్ధీకరించాలి. మౌలిక సదుపాయాలు, భద్రత: పటిష్టమైన బ్యారికేడ్‌లు, అత్యవసర ఎగ్జిట్ మార్గాలు, తగినంత వెంటిలేషన్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. భద్రత, నిఘా: జన సమూహ కదలికలను పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, శిక్షణ పొందిన భద్రతా సిబ్బందిని మోహరించాలి. అత్యవసర సంసిద్ధత: తక్షణ ప్రతిస్పందన కోసం వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక యూనిట్లను వ్యూహాత్మకంగా నియమించాలి. భయభ్రాంతులకు లోనవకుండా ఉండేందుకు సైన్‌బోర్డ్‌లు, హెల్ప్‌లైన్ నంబర్‌లు, రియల్ టైమ్ డిజిటల్ అప్‌డేట్‌ల ద్వారా హాజరైన వారికి అవగాహన కల్పించాలి. తొక్కిసలాటలను నివారించడానికి వ్యవస్థాపరమైన మార్పులు, సాంకేతికతను జోడించడం చాలా కీలకం. ఇప్పుడు అత్యవసరం. కఠినమైన ముందస్తు నమోదు: ప్రవేశ పరిమితులను నియంత్రించడానికి తప్పనిసరి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను అమలు చేయాలి. అధునాతన ఏఐ పర్యవేక్షణ: రియల్ టైమ్ క్రౌడ్ విశ్లేషణ కోసం, రద్దీని అంచనా వేయడానికి, జన సంచయాన్ని నివారించడానికి ఏఐ, డ్రోన్‌లను ఉపయోగించాలి. జన మనస్తత్వం, అత్యవసర ప్రతిస్పందనలలో నైపుణ్యం ఉన్న శిక్షణ పొందిన సిబ్బందిని, వాలంటీర్లను మోహరించాలి. సెక్టార్ల వారీగా జన నిర్వహణ, వన్–వే కదలిక మార్గాలు, ప్రత్యేక అత్యవసర లేన్లను అమలు చేయాలి. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికారులు, భద్రతా సిబ్బంది, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి తరచుగా తొక్కిసలాట ప్రతిస్పందన డ్రిల్స్‌ను నిర్వహించాలి. నివారణ అనేది చికిత్స కంటే ఉత్తమం!" భవిష్యత్తులో తొక్కిసలాటలు జరగకుండా నిరోధించడానికి చురుకైన జన నిర్వహణ, సాంకేతికత జోడింపు, కఠినమైన నిబంధనలు కీలకం. సమర్థవంతమైన విధానాల అమలు, వివిధ ఏజెన్సీల సమన్వయం ప్రాణాలను కాపాడుతుంది, ప్రజల సమావేశాలను సురక్షితంగా నిర్వహిస్తుంది.

# మతోన్మాదుల ఆరాచాకాలపై పోరాడేది కమ్యూనిస్టులే

## ఈసీఐఎల్ చేరుకున్న సిపిఐ బస్సు జాతకు ఘన స్వాగతం - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్



**ఏఎస్ రావునగర్, నవంబర్ 20, (తెలంగాణ దిశ) :** దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నర్సింహా అన్నారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరగనున్న సీపీఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బాసర నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు జాతా మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ కు చేరుకుంది. దమ్మాయిగూడ మీదుగా ఈసీఐఎల్ చౌరస్తా వరకు సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ నాయకత్వం భారీ ఎత్తున జాతా బృందానికి స్వాగతం పలికారు. జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, వలి ఉల్లా ఖాద్రి, ఉప్పలయ్య, నరేంద్ర ప్రసాద్ లకు పార్టీ నాయకులు పూలమాలలు, ఎర్ర కండువాలు వేసి స్వాగతం పలకారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతి పక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరో వైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని అన్నారు. భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారమన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపు నిచ్చారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగిపోతున్నాయని, రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు. ఈ క్రమంలో ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని, దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అనేక సంఘాలను నిర్మాణం చేసిందని, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక, కర్షక, మేధావి వర్గాలతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రజా సంఘాలకు దిశా నిర్దేశం చేసిందన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్ కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని అన్నారు. బూటకపు ఎన్ కౌంటర్లు, బిజెపికి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు, రోడ్ల మీదికి రావాలని అన్నారు. అశేష త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ మరింత త్యాగాలకు సిద్ధపడుతూ భవిష్యత్తులో బిజెపి చేస్తున్న దుర్మార్గ రాజకీయాలను తిప్పి కొట్టడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదే విధంగా జాతాకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ వంద వసంతాలలో సీపీఐ అశేష త్యాగాలు చేసిందని, అధికార కాంక్ష ఉదేశ్యంతో కాకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాతో ప్రజల మన్ననలు పొందిన ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు స్వార్థ ప్రయోజనాల కోసమే రాజాకీయాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని, అందుకే ప్రజల కోసం నిరంతరం ఉద్యమించే సీపీఐ ను ఆదరించాలని ఆమె అన్నారు. అదే విధంగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల పాలకుల నిర్లక్ష్య పూరిత విధానాలు మారాలని చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జి. దామోదర్ రెడ్డి,.సాయిలు గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, ధర్మేంద్ర, సత్య ప్రసాద్, శంకర్, రచ్చ కిషన్, నర్సింహా, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ నేతలు నారా నర్సింహా, బాబురావు, సాంబశివరావు, జాన్, మిరియాల సాయిలు, స్వరూప, రాజేశ్వరి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నేతలు గిరిబాబు, వికాస్, నదీమ్, మహేష్, అజీమ్, సమీర్, శబాజ్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.



## రూ. 1.10 సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేత



అనారోగ్యంతో బాధపడుతున్న నిజాంపేట్ ప్రగతినగర్ కు చెందిన యార్లగడ్డ సుబ్బయమ్మ నాగేశ్వరరావుకు గురువారం చికిత్స కోసం రూ. 1.10 లక్షల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని టిఆర్ఎస్ నేతలు అందజేశారు. నిరుపేద కుటుంబం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి. వివేకానంద సహకారంతో ఎల్ఓసిని మంజూరు చేయించారు. బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కార్యాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత వారు కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందజేశారు.

– (కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)

## నాగారంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నాగారం మున్సిపల్ పరిధి బృందావన్ కాలనీ, రాజ్ సుఖ్ నగర్ కాలనీలలో సిసి రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కాలనీ వాసుల పిలుపు మేరకు సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దశలవారీగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీలకు కోట్లాది రూపాయల నిధులు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పంగ హరిబాబు, అన్నం రాజ్ సుమిత్ర సురేష్, జై దాసు, వి. మల్లారెడ్డి, వేణుగోపాలరావు, బాలరాజు, తిరుపతయ్య, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

– (నాగారం తెలంగాణ దిశ)



## పరామర్శ...,

ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీకి చెందిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శివానంద్ మాతృమూర్తి శకుంతల చిత్ర పటానికి తెలుగు దేశం పార్టీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ గురువా రం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్, ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్, సీనియర్ నేతలు గోబేరు రమేష్, గొట్టిపాటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

– (ఏఎస్ రావునగర్, తెలంగాణ దిశ)

## ఫీల్డ్ విజిట్లు... సమీక్షలు

**ఏలూరు,తెలంగాణ దిశ :** ప్రతిపక్షంలో ఉంటేనే విమర్శిస్తారు. ఫీల్డ్ విజిట్‌లు అంటూ హడావుడి చేస్తారు. అధికారంలోకి వచ్చేసరికి ఇవేమి ఉండవా జనం బాధలు పవన్‌కు పట్టవా అంటూ వైసీపీ పలుసార్లు పవన్‌ను అటాక్ చేసి తీరు ఇది. కానీ మొంథా తుపాన్ సందర్భంగా సేనాని ఫీల్డ్ విజిట్లు చేశారు. రైతులను పరామర్శించారు. అలాగే ఆలయాల సందర్శన చేసి వార్తల్లో నిలిచారు. పవన్ కల్యాణ్..ఏపీ డిప్యూటీ సీఎం. అంటే సీఎం తర్వాత అంతటి పోస్ట్‌గా చెబుతుంటారు. పైగా కూటమిలో కీరోల్. అందుకు తగ్గట్లుగానే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ప్రయారిటీ ఇస్తున్నారు. పవన్ కూడా తన శాఖల వ్యవహారాలను చూసుకుంటూనే.. పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మొంథా తుఫాన్ విపత్తు సమయంలో ఫీల్డ్ విజిట్లు చేసి జనం దృష్టి ని ఆకర్షించారు. ఓవైపు సీఎం చంద్రబాబు, మరోవైపు పవన్ గ్రౌండ్ లెవల్‌లో పర్యటించి జరిగిన నష్టంపై ఆరా తీశారు. అయితే పవన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనం సమస్యలు అంటూ గళమెత్తి..అపోజిష న్‌లోకి వచ్చేసరికి మౌనంగా ఉండిపోతున్నారని పలుసార్లు వైసీపీ విమర్శిస్తూ ఉంటోంది. అయితే తనదెప్పుడూ జనం బాటే అని ప్రూవ్ చేస్తున్నారు పవన్. కూటమి ప్రభుత్వంలోని లోటుపాట్లపై కూడా అప్పుడప్పుడు తన వాయిస్ వినిపిస్తున్నారు. పవన్ వెండి తెరమీద పవర్ స్టార్. తమ అభిమాన నటుడిని నేరుగా చూడాలని..ఆయన మాట వినాలని కోరుకునే ఫ్యాన్స్ కోకొల్లలు. ఈ క్రమంలోనే పవన్ క్షేత్రస్థాయి పర్యటనలు పెట్టుకోవడానికి ఇష్టపడరు. ఫీల్డ్‌కు వెళ్తే జనం గుమిగూడటం.. అధికారుల హడావుడి..అంతా సినిమా స్టార్ వచ్చినట్లుగానే హంగామా ఉంటుందని గతంలో పలు గ్రౌండ్ లెవల్ విజిట్లను క్యాన్సిల్ చేసుకున్నారు. తాను జిల్లాల పర్యటనకు వెళ్తే.. సెల్ఫీలు, ఫ్యాన్స్ స్లోగన్స్‌తో ఇష్యూ సైడ్ ట్రాక్ పడుతుందని..అధికారులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీసేవారు. దీంతో అటు వైసీపీకి టార్గెట్ అయిపోయారు పవన్. జనసేనాని అని చెప్పుకునే పవన్‌కు కూటమి ప్రభుత్వంలో సమస్యలు కనిపించడం లేదా అంటూ ఫ్యాన్ పార్టీ లీడర్లు విమర్శలు చేస్తున్నారు. దీంతో అటు ఫ్యాన్స్ హంగామాకు..ఇటు వైసీపీ విమర్శలకు చెక్ పెడుతూ..గ్రౌండ్ లెవల్‌లో పర్యటించారు పవన్. రాజకీయ తెరపై జనసేనానిగా పవన్ పవర్ ఫుల్ లీడర్. ఉప ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు మోస్తూనే ఆయన జనాలతో మమేకం అవుతున్నారు. ఇలా ఆయన సినీ జీవితం ప్రజా జీవితం రెండింటినీ జాగ్రత్తగా బాలెన్స్ చేసుకుంటూ వెళ్తుంటారు. మొంథా తుఫాన్ బాధితులను పరామర్శించేందుకు పర్యటన పెట్టుకున్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. తనను కలిసిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకున్న పవన్..రైతులతో నేరుగా మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పొలంలోకి దిగి పంట దెబ్బతిన్న పరిస్థితులను గమనించారు. ఈ పర్యటన మొత్తం రైతుల సాధక బాధలు వినడంతోనే సాగింది. డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయి పర్యటనలో ఎక్కువ సేపు గడపటం, నీళ్లు, బురదను లెక్క చేయకుండా పొలాల్లో తిరగడం ఆసక్తికర చర్చకు దారి తీసింది. పవన్ పర్యటన అంటే లేనిపోని హడావుడి ఉంటుందని విమర్శిస్తూ ఉంటుంది వైసీపీ. ఇప్పుడు పవన్ ఫీల్డ్ విజిట్‌పై కూడా ట్రోల్స్ చేస్తున్నారు.

కానీ సేనాని పర్యటనలో ఎక్కడా హంగామా కనిపించలేదని అంటున్నారు. తమ సమస్యలను తెలుసుకోడానికి పవన్ చూపిన చొరవ రైతులను ఆకట్టుకుందని అంటున్నారు. ఇక తిరుగు ప్రయాణంలో ఆధ్యాత్మిక పర్యటన..ఆ తర్వాత రోడ్డు పక్కన కూరగాయలు, కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకునే వ్యాపారులను పవన్ పలకరిం చారు. ఎంత సినీ స్టార్ అయినా..పూర్తిగా పొలిటికల్ లీడర్‌గా..బాధ్య తాయుతమైన డిప్యూటీ సీఎం పోస్ట్‌లో పవన్ చూపించిన చొరవ.. రైతులను ఎంతగానో ఆకట్టుకుందట. పవన్ గ్రౌండ్ లెవల్ టూర్‌పై జనసేన క్యాడర్ కూడా హ్యాపీగా ఉందట. వైసీపీ విమర్శలకు చెక్ పెట్టేలా తమ అధినేత రైతులను పరామర్శించడం..ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంపై హ్యాపీగా ఫీల్ అవుతున్నారట.

## టీచర్లకు అగ్నిపరీక్షలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపా ధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2025) గుది బండలా మారింది. 2011కి ముందు డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు సర్వీస్‌లో కొనసాగాలంటే టెట్ ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. వీరంతా రెండేళ్లలోపు టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని గడువు ఇచ్చింది. అయితే ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి మాత్రం టెట్ నుంచి మినహాయింపు ఇచ్చారు. వీనే పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ ఉత్తీర్ణులు కావాల్సిందేనని స్పష్టం చేసింది. ఇప్పుడు ఈ నిబంధనలు ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రస్తుతం విధుల్లో ఉన్న 1.8 లక్షల మంది టీచర్లు ఉన్నారు. వీరంతా రెండేళ్లలో టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. వీరిలో పీఈటీ, పీడీలకు టెట్ అవసరం లేదు. వీరిని మినహాయించే దాదాపు లక్షన్నర మంది టీచర్లు టెట్ పరీక్షలో అర్హత సాధించవల్సి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2010 ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. 2010 తర్వాత ఉపాధ్యాయ పోస్టులలో చేరిన వారంతా టెట్ ఉత్తీర్ణత సాధించి చేరిన వారే కావడం విశేషం. 2010 కంటే ముందు కేవలం డీఎస్సీ పరీక్షను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇందులో ప్రతిభ కనబరచిన వారికి ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారు. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 2027 ఆగస్టు 31వ తేదీలోపు వీరంతా టెట్ ఉత్తీర్ణులు కావాల్సి ఉంది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఒకవేళ రెండేళ్లలో వీరంతా టెట్ ఉత్తీర్ణత సాధించలేకుంటే ఉద్యోగం వదులుకోవల్సి ఉంటుందని తీర్పు సందర్భంగా సుప్రీం స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చట్టాన్ని పరిగణలోకి తీసుకొని ఇన్ సర్వీస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ టెట్ ఉత్తీర్ణత సాధించాలని చెప్పడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఎన్‌సీటీఈ మార్గదర్శకాలలో సవరణ చేసే విధంగా రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. టెట్ పరీక్ష ఉపాధ్యాయులకు గుడిబండగా మారిందని, పాతికేళ్లకు పైగా ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులు ఇప్పుడు చదివి రాయాలంటే విద్యార్థుల భవిష్యత్ ఏమౌతుందో కనీసం పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. టెట్ పరీక్షకు చదవాలా విద్యార్థులకు చదువు చెప్పాలా అంటూ ప్రశ్నిస్తున్నారు.

# నల్ల జీలకర్రలో అనేక లాభాలు..!




జీలకర్రను మనం ఎప్పటి నుంచో వంట ఇంటి పోపు దినుసుగా ఉపయోగిస్తున్నాం. జీలకర్రను నిత్యం అనేక వంటల్లో వేస్తుంటారు. జీలకర్రను కూరల్లో వేస్తే కూరలు చక్కని వాసన వస్తాయి. రుచిగా కూడా ఉంటాయి. అయితే జీలకర్రలో మరో రకం జీలకర్ర కూడా ఉంటుంది. అదే నల్ల జీలకర్ర. దీన్ని చాలా మంది చూసి ఉండరు. కానీ నల్ల జీలకర్రను కూడా మనం ఉపయోగించవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. నల్ల జీలకర్రను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుండాలి. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నల్ల జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ వీటిల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

కీళ్ల నొప్పులు, వాపులకు..: నల్ల జీలకర్రలో అధికంగా ఉండే థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటుంది. అందువల్ల ఈ జీలకర్రను వేసి మరిగించిన నీళ్లను రోజూ సేవిస్తుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నల్ల జీలకర్రలో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. అంటే దీన్ని తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. నల్ల జీలకర్రలో ఉండే సమ్మేళనాలు ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. నల్ల జీలకర్రను తీసుకుంటే అలర్జీలను సైతం తగ్గించుకోవచ్చు. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఊపిరి సరిగ్గా పీల్చుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..: అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి నల్ల జీలకర్ర ఎంతగానో మేలు చేస్తుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్రను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతోపాటు ట్రై గ్లిజరైడ్స్ కూడా తగ్గుతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

క్యాన్సర్ కణాలకు ఔషధం..: నల్ల జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. సైంటిస్టులు జంతువులపై చేసిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైంది. నల్ల జీలకర్ర నుంచి తీసిన నూనె కూడా మనకు లభిస్తుంది. దీన్ని వాడడం వల్ల అనేక చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మొటిమలు, గజ్జి, తామర, దురద, సోరియాసిస్ వంటి సమస్యలకు ఈ నూనెచక్కగా పనిచేస్తుంది. గాయాలు,పుండ్లను త్వరగా మానేలా కూడా చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం నల్ల జీలకర్ర నూనె జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది.శిరోజాలకు దీన్ని రాస్తుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. ఇలా నల్ల జీలకర్రను వాడితే అనేక లాభాలను పొందవచ్చు.

# గుండెపోటుకు చెక్ పెట్టే ఈ ఫుడ్ ఐటమ్స్ గురించి మీకు తెలుసా..?



ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నాపెద్దా, ఆడామగ తేడా లేకుండా గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయి. నిత్యం కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు, ఎలాంటి గుండె జబ్బుల ఆనవాళ్లు లేని ఆరోగ్యవంతులు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్‌లతో, కార్డియక్ అరెస్ట్‌లతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఆకస్మిక గుండె రుగ్మతలకు చెక్‌పెట్టేందుకు కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమమైన ఆహార పదార్థాలు చేపలు, గుడ్లు. ఈ రెండింటిలోనూ ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు శాఖాహారులైతే చేపలు, గుడ్లకు బదులుగా డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. డ్రై ఫ్రూట్స్‌లో కూడా ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులను నివారిస్తాయి. పప్పుధాన్యాలు, బీన్స్‌ను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి శరీరానికి పుష్కలంగా ప్రోటీన్‌ను అందించడంతోపాటు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడుతాయి. అదేవిధంగా సిట్రస్ జాతి పండ్లలో కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక పోషకాలు ఉంటాయి. సిట్రస్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దాంతో ఆకస్మిక గుండెపోట్లు, కార్డియాక్ అరెస్ట్‌ల వంటివి జరగకుండా ఉంటాయి.

# కాలానికి తగ్గట్టే..

ఆహార అలవాట్లను కూడా.. కాలానికి తగ్గట్టుగా మార్చుకోవాలి. ఇష్టమైన వంటకమైనా.. సీజన్‌కు సెట్‌కాకుంటే పక్కన పెట్టేయాలి. లేదంటే, ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా, వేసవిలో కొన్ని కూరగాయలతో అనారోగ్యం పొంచి ఉంటుంది. కాబట్టి, ఎండకాలంలో ఏయే కూరగాయలు, వంటకాలు తినకూడదో తెలుసుకుంటే మంచిది. వంకాయ.. కూరగాయల్లో రారాజుగా పేరు. కానీ, వేసవిలో మాత్రం ఆరోగ్యానికి శత్రువు. వంకాయను వేడి కూరగాయగా చెబుతారు నిపుణులు. వేసవిలో దీన్ని తినడం వల్ల జీర్ణవ్యవస్థను బలహీనపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్ వంటి పొట్ట సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొందరిలో అలెర్జీలు కూడా రావొచ్చు. ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే కాలీఫ్లవర్.. ఎండల్లో శరీరానికి హాని కలిగిస్తుంది. ఇందులో అధిక మొత్తంలో సల్ఫర్ ఉంటుంది. ఇది శరీరంలో వేడిని పెంచుతుంది. ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలకూ దారితీస్తుంది.

మూత్రపిండాల సమస్యలు, రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉన్నవారు వేసవిలో చేమదుంపలను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఆగ్జాలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది మూత్రపిండాల పని తీరుపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, వేసవిలో డీహైడ్రేషన్ వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. అలాంటి కాలంలో చేమదుంపలు తింటే.. కిడ్నీలకు మరింత హాని కలుగుతుంది. మాంసం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాంతో, జీర్ణవ్యవస్థపై అధిక ఒత్తిడి పడుతుంది. ఇక



శరీరం వేడిగా ఉండే వేసవిలో మటన్ వంటకాలు తింటే.. శరీర ఉష్ణోగ్రత మరింతగా పెరుగుతుంది. కాబట్టి, వేసవిలో మాంసాహారాన్ని తగ్గించుకోవడం మంచిది. ఇక వేడివేడి కాఫీలు, టీలను కూడా తగ్గించాలి. ఇవి శరీర ఉష్ణోగ్రతను అమాంతం పెంచేసి, మరింత అసౌకర్యాన్ని కలిగిస్తాయి. వీటికి బదులుగా మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లను ఎంచుకుంటే బెటర్! వేసవి అంటేనే.. పచ్చళ్ల సీజన్. ముఖ్యంగా ప్రతి ఇంట్లోనూ మామిడికాయలతో పచ్చళ్లు పెట్టుకుంటారు. కానీ, ఈ కాలంలో వీటికి దూరంగా ఉండటమే మంచిది. పచ్చళ్లలో ఉప్పు, నూనె అధికంగా వాడతారు. ఉప్పు అధికంగా తీసుకుంటే.. శరీరం త్వరగా నీటిని కోల్పోతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక, అధిక నూనె కూడా వేసవిలో అనారోగ్యానికి కారణమవుతుంది.

# నిమ్మ ఆకులను ఎలా ఉపయోగించాలంటే..

## ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!



నిమ్మకాయల వల్ల మనకు ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసాన్ని చాలా మంది వేసవిలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. దీని వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. నిమ్మకాయల్లోని రసంలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా వ్యాధులను దరి చేరకుండా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అయితే నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. నిమ్మ ఆకులను ఉపయోగించి అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. నిమ్మ ఆకుల్లో సిట్రిక్ యాసిడ్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి.

నిద్రలేమి సమస్యకు..: నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి నీటిలో వేసి మరిగించాలి. 10 నిమిషాలు మరిగాక స్టవ్‌ను ఆఫ్ చేసి నీళ్లను వడకట్టి ఆ నీళ్లు గోరు వెచ్చగా ఉండగానే కొద్దిగా తేనె కలిపి తాగేయాలి. ఈ నీళ్లను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుం ది. రాత్రి పూట ఈ నీళ్లను తాగితే మనస్సుకు విశ్రాంతి కలిగి నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ నీళ్లను సేవించడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అసిడిటీ సమస్య ఉన్నవారు మాత్రం ఈ నీళ్లను సేవించకూడదు. నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి చర్మం కనిపించే ప్రాంతాల్లో రాయాలి. దీంతో దోమలు దూరంగా పోతాయి. అలాగే ఇంట్లో కిటికీలు, తలుపులు, ఇతర ప్రదేశాల్లో నిమ్మ ఆకులను నలిపి చిన్నపాటి గిన్నెలో ఉంచితే ఈగలు, పురుగులు, బొద్దింకలు రాకుండా అడ్డుకోవచ్చు.

చర్మ సంరక్షణకు..: నిమ్మ ఆకులను కొద్దిగా నలిపి నీటిలో వేసి బాగా కలిపి ఆ నీళ్లతో స్నానం చేయాలి. దీంతో చెమట వాసన రాదు. దుర్వాసన రాకుండా అడ్డుకోవచ్చు. శరీరం చక్కని వాసనను అందిస్తుంది. ఇది మనస్సును కూడా రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. అలాగే చర్మం సంరక్షించబడుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి కాంతివంతంగా మారుతుంది. చర్మం మెరుస్తుంది. సహజసిద్ధమైన నిగారింపును పొందుతుంది. కొన్ని నిమ్మ ఆకులను నీటిలో వేసిమరిగించాలి. ఆ నీళ్లను సగం బకెట్ గోరు వెచ్చని నీటిలో పోసి కలపాలి. అనంతరం ఆ బకెట్‌లో పాదాలను మునిగేలా 15 నిమిషాల పాటుఉంచాలి.ఇలాచేస్తుంటే పాదాలకండరాలకు ప్రశాంత త లభిస్తుంది. పాదాలు, కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా..: నిమ్మ ఆకులను సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు. నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సేకరించి ఒక స్ప్రే బాటిల్‌లో పోసి ఉపయోగించాలి. ఇంట్లో దుర్వాసన వస్తున్న చోట్లలో ఈ నీళ్లను స్ప్రే చేయాలి. దీంతో వాసన పోతుంది. రూమ్ అంతా పరిమళంతో నిండిపోతుంది. నిమ్మ ఆకులను బాగా నూరి మెత్తని పేస్టులా చేసి అందులో కాస్త తేనె, పెరుగు వేసి కలిపి ఫేస్ ప్యాక్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి ఆరిన తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. ముఖంపైఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం మృదువుగా మారుతుంది. చర్మంపై అలర్జీలు వచ్చే వారు ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసి ఈ చిట్కాను ఉపయోగించాలి. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో పెరుగు కలిపి జుట్టుకు పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే చుండ్రు పోతుంది. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. ఇలా నిమ్మ ఆకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# కాఫీకీ ఓ టైముంది



కాఫీ తాగడం.. ఆరోగ్యానికి మంచిదే! కానీ, ఎప్పుడు తాగుతున్నాం? ఎంత తాగుతున్నాం? అనేది కూడా ముఖ్యమని అంటున్నారు అమెరికా పరిశోధకులు. గుండె, శరీరం మీద కెఫీన్, కాఫీ తాగే సమయం చూపించే ప్రభావాలపై ఓ పరిశోధన జరిగింది. అమెరికా నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సంస్థ.. దాదాపు పదేండ్లపాటు ఈ అధ్యయనం నిర్వహించింది. ఇందులో పాల్గొన్నవారు రోజుకు కనీసం ఒక్కసారైనా తీసుకునే ఆహారం, పానీయాలను క్షుణ్నంగా పరిశీలించింది. సర్వే సమయంలో సంభవించిన మరణాలను, వాటి కారణాలను నమోదు చేసింది. ఆయా డేటాలను విశ్లేషించి.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. వీరిలో 52 శాతం మందికి కాఫీ తాగే అలవాటు ఉంది. అందులోనూ 36 శాతం మంది ఉదయం మాత్రమే కాఫీ తాగుతుండగా.. మిగిలిన 16 శాతం మంది రోజులో అనేకసార్లు కాఫీ తాగుతారని చెప్పారు. అయితే, కాఫీ తాగనివారితో పోలిస్తే.. ఉదయంపూట కాఫీ తాగేవారికి ఏ కారణంతోనైనా మరణం సంభవించే ముప్పు 16 శాతం, గుండెజబ్బుతో మరణించే ముప్పు 31 శాతం తక్కువగా ఉంటున్నట్టు తేలింది. అయితే, రోజంతా రెండుమూడు సార్లు కాఫీ తాగేవారిలో ఇలాంటి ప్రయోజనాలేవీ కనిపించలేదని పరిశోధకులు వెల్లడించారు. మధ్యాహ్నం, సాయంత్రం కాఫీ తాగేవారిలో జీవగడియారం క్రమం తప్పుతుందనీ, మెలటోనిన్ వంటి హార్మోన్ల మోతాదులు అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఫలితంగా ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి.. రక్తపోటు, గుండెజబ్బు ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.



# బత్తాయి పండ్లను లైట్ తీసుకోకండి..

## ఇవి మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు..

బత్తాయి పండ్లు.. చూసేందుకు అచ్చం నారింజ పండ్లలాగే ఉంటాయి. కానీ నారింజ పండ్లంత తియ్యగా ఉండవు. మరీ పుల్లగా కూడా ఉండవు. కానీ ఇవి రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను కలిగి ఉంటాయి. చాలా మంది రహదారుల పక్కన ఉండే జ్యూస్ సెంటర్లలో బత్తాయి రసం తాగేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ పండ్లు కాస్త తీపి, పులుపు రుచి కలిగి ఉంటాయి. చూసేందుకు పెద్ద నిమ్మ పండు సైజులో ఉంటాయి. బత్తాయి పండ్లనే స్వీట్ లైమ్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్ల గుజ్జు లేత పసుపు రంగులో ఉంటుంది. బత్తాయి పండ్లను చాలా మంది నేరుగా తింటారు. కానీ ఈ పండ్లను జ్యూస్‌గా తాగితేనే చాలా బాగుంటుంది. బత్తాయి పండ్ల రసాన్ని చాలా మంది ఇష్టంగా తాగుతారు. బత్తాయి పండ్లను తింటున్నా లేదా జ్యూస్‌ను తాగుతున్నా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

నోటి దుర్వాసనకు చెక్..: బత్తాయి పండ్లలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. జలుబు, జ్వరం వచ్చినప్పుడు రోజుకు 2 సార్లు ఈ పండ్ల జ్యూస్‌ను తాగాలి. దీంతో త్వరగా కోలుకుంటారు. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. చురుగ్గా మారుతారు. బత్తాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది దంతాలు, చిగుళ్లను దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. బత్తాయి పండ్లను తింటే నోట్లో లాలాజలం అధికంగా స్రవించబడుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సులభంగా, త్వరగా జీర్ణం చేస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

మలబద్ధకం ఉండదు..: బత్తాయి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే మలబద్ధకం తగ్గుతుంది. రోజూ ఉదయం సుఖ విరేచనం అవుతుంది. బత్తాయి పండ్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు, ఆమ్లాలు విడుదల అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది.

ఏదైనా వ్యాధి వచ్చిన వారు బత్తాయి పండ్ల రసాన్ని సేవిస్తుంటే త్వరగాశక్తి లభించి రోగం నుంచి త్వరగా కోలుకుంటారు. ఉదయం జాగింగ్ లేదా వాకింగ్, యోగా, వ్యాయామం చేసిన అనంతరం ఒక గ్లాస్ బత్తాయి పండ్ల రసం సేవిస్తే శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. ఎంత పనిచేసినా నీరసం, అలసట రావు. బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా టీ, కాఫీ వంటివి తాగకుండా బత్తాయి పండ్ల రసం తాగితే ఎంతో మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

విరేచనాల నుంచి ఉపశమనం..: బత్తాయి పండ్లలో ఉండే ఆమ్లాలు జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. అజీర్తితో బాధపడేవారికి బత్తాయి రసం ఔషధంగా పనిచేస్తుంది.బత్తాయి పండ్లలో ఉండే పొటాషియంవిరేచనాలను తగ్గిస్తుంది. బాధితులు త్వరగా కోలుకునేలా చేస్తుంది. కామెర్లు వచ్చిన వారు ఈ పండ్ల రసం తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. వాంతులు, తలతిరగడం వంటి సమస్యలు ఉన్నవారు బత్తాయి పండ్ల రసం తాగితే మంచిది. గొంతు సంబంధ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు బత్తాయి రసం తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది. రోజూ ఈ జ్యూస్‌ను సేవించడం వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బ్లడ్ క్లాట్స్ కరిగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా బత్తాయి పండ్లు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. కనుక ఇవి కనబడితే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.

# అమెరికాలో మాంద్యం ముప్పు!



న్యూయార్క్: అమెరికాలో మాంద్యం ముప్పు పెరుగుతోంది, కాబట్టి అక్కడి కేంద్ర బ్యాంకు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. అంటే ఇప్పుడు అమెరికాలో రుణాలు తీసుకోవడం మునుపటి కంటే కొంచెం చౌకగా ఉంటుంది. ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని ఫెడరల్ రిజర్వ్ సూచించింది. వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి. కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరిగుతోంది. కాబట్టి, వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడులు, వినియోగాన్ని ప్రోత్సహించాలనుకుంటోంది. రుణాలు, హోమ్ లోన్ల ఇఓఎ తగ్గుతుంది. దీనివల్ల ప్రజల ఖర్చు చేసే సామర్థ్యం పెరుగుతుంది. విదేశీ పెట్టుబడిదారులు మళ్ళీ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మొగ్గు చూపవచ్చు, దీనివల్ల స్టాక్ మార్కెట్లో వృద్ధి ఉండవచ్చు. బంగారం-చమురు వంటి వస్తువుల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. ఉద్యోగ సృష్టి మందగించడం, పని గంటలు తగ్గడం, నల్లజాతి కార్మికుల్లో నిరుద్యోగం పెరగడంపై పెరుగుతున్న ఆందోళనల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ హెచ్చరిక సంకేతాలతో నిర్ణయం తీసుకున్నట్టు ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ అన్నారు.

"ప్రమాదరహిత మార్గాలు లేవు. ఏమి చేయాలో చాలా స్పష్టంగా లేదు" అని పావెల్ వ్యాఖ్యానించారు, ఫెడ్ గరిష్ట ఉపాధి లక్ష్యంతో ద్రవ్యోల్బణ నియంత్రణను సమతుల్యం చేయాలి అని పేర్కొన్నారు. నిరుద్యోగ రేటును స్థిరంగా ఉంచడానికి అవసరమైన స్థాయి కంటే నియామక వేగం పడిపోయిందని పావెల్ అంగీకరించారు. పరిమిత నియామకాలు, తొలగింపులలో స్వల్ప పెరుగుదలతో కలిపి, నిరుద్యోగం త్వరగా మరింత పెరుగుతుందని హెచ్చరించారు. "మైనారిటీ నిరుద్యోగం పెరుగుతుండటాన్ని చూస్తున్నారు. మొత్తం మీద తక్కువ జీతాల ఉద్యోగ సృష్టితో పాటు, మార్జిన్‌లో, కార్మిక మార్కెట్ బలహీనపడుతోందని తెలుస్తోంది. ఇకపై అది మృదువుగా ఉండాల్సిన అవసరం లేదు," అని ఆయన అన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రేటు తగ్గింపు, ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రోత్సహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్లను మరింత తగ్గించడానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు తెలిపారు. బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 4 శాతం నుంచి 4.25 శాతం శ్రేణికి తీసుకువచ్చే కోతను ప్రకటిస్తూ, ఈ సంవత్సరం మరో రెండు కోతలు ఉండవచ్చని ఫెడ్ సూచించింది. వడ్డీ రేటు తగ్గింపు, స్వల్పకాలిక మెచ్యూరిటీల కోసం ప్రభుత్వ సెక్యూరిటీల జారీని సమతుల్యం చేయడం ద్వారా కంపెనీలు, సాధారణంగా ఆర్థిక వ్యవస్థకు రుణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆశించిన ప్రభావాన్ని పొందవచ్చని సహ వ్యవస్థాపకుడు విశాల్ గోయెంకా అన్నారు. "ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని రేటు కోతల అంచనాతో బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి మంచి సమయం" అని ఆయన పేర్కొన్నారు. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్‌లో గ్లోబల్ ఈక్విటీస్ హెడ్ అరిందం మండల్ ప్రకారం, ఈఓఓఎ చర్య 25 బేసిస్ పాయింట్ల కోతతో అంచనాలకు అనుగుణంగా ఉంది, అవసరమైతే మిగిలిన సంవత్స రంలో మరో 2 కోతలను సూచిస్తుంది.

ఈసంవత్సరం చివరి నాటికి నిరుద్యోగిత రేటు 4.5 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నందున ఉద్యోగాల సంఖ్య కీలకం. సుంకాలకారణంగా ధరలు స్వల్పకాలంలోపెరుగుతాయని మాత్రమే కాకుండా,ద్రవ్యోల్బణం 2శాతం కంటే ఎక్కువగాఉంటుందని వారు అంచనా వేస్తున్నందున ద్రవ్యోల్బణం ఆధారిత వ్యాఖ్యానం ఆసక్తికరంగా ఉంది, ఇది 2027 వరకు ఫెడ్ లక్ష్య ద్రవ్యోల్బణం. ఇది 7సం వత్సరాల వరుస ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగా ఉంటుందని సూచిస్తుంది" అని ఆయన వివరించారు.



## పెద్దలకు ప్రత్యేక ఆహారం!

మనదేశం 'యువ భారత్'గా వెలిగిపోతున్నది. గణాంకాలను పరిశీలిస్తే.. యువతే ఎక్కువ సంఖ్యలో కనిపిస్తున్నది. అదే సమయంలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్యా.. ఇక్కడ అధికంగానే ఉన్నది. దాదాపు 14 కోట్ల మంది వృద్ధులకు భారత్ నీడనిస్తున్నది. 2050 నాటికి.. ఆ సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉన్నది. కానీ, పెద్దవాళ్ల ఆరోగ్యం మాత్రం అధిక నిర్లక్ష్యానికి గురవుతున్నది. ఈ క్రమంలో వారి ఆరోగ్యానికి మందులతో కాకుండా.. ఆహారంతోనే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. వృద్ధాప్యం అంటే అనారోగ్యం కాదు. అదో శారీరక మార్పు మాత్రమే! వయసు పెరిగే కొద్దీ.. కండరాల ద్రవ్యరాశి తగ్గుతుంది. రక్తంలో చక్కెరశాతం పెరుగుతుం ది. ఫలితంగా, ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఈ క్రమంలో అనేక శారీరక మార్పులు సంభవిస్తాయి. ఈ మార్పులను అర్థం చేసుకుంటూ, అందుకు అనుగుణంగా ఆహారాన్ని అందిస్తే.. వృద్ధుల ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది. వయసు పెరిగేకొద్దీ శరీరానికి పోషకాల అవసరం పెరుగుతుంది. కానీ, జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపులోని ఆమ్లం, ఎంజైమ్‌ల స్థాయులూ తగ్గుతాయి. ఫలితంగా, ప్రొటీన్ శోషణపై ప్రతికూల ప్రభావితం పడుతుంది. ఇలాంటి సమయంలో పెద్దవాళ్లకు గంజి, పులియబెట్టిన ఆహారాలు, తేలికైన సుగంధ ద్రవ్యాలు, అప్పుడే వండిన భోజనం అందించాలి. ఇవన్నీ జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. పోషకాల శోషణను మెరుగుపరుస్తాయి. పెద్దల ఆహారంలో కూరగాయలు ఎక్కువగా ఉండేలా జాగ్రత్త పడాలి. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను పూర్తిగా పక్కన పెట్టాలి. ఇక ఒక్కపూట కూడా భోజనం మానేయడం మంచిదికాదు. పోషకాహారంతోపాటు అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటే.. మెరుగైన ఆరోగ్యం సొంతమవు తుంది. ఇక వృద్ధాప్యంలో పలకరించే బ్రెయిన్ ఫాగ్ కూడా ఆమడదరం పారిపోతుంది. ఎందుకంటే.. న్యూరోట్రాన్స్‌మిటర్ కార్యకలాపాలు తగ్గడానికీ, శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు లేకపోవడానికీ సంబంధం ఉంటుందని పలు సర్వేలు తేల్చాయి కూడా.

# పాలస్తీనా స్వయం ప్రతిపత్తికి బ్రిటన్ గుర్తింపు

## కెనడా, ఆస్ట్రేలియా కూడా

లండన్ : పాలస్తీనాను స్వయం ప్రతిపత్తి దేశంగా గుర్తిస్తున్నట్లు బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా దేశాలు అధికారికంగా ప్రకటించాయి. బిటన్ నిర్ణయం చరిత్రాత్మకమైనది. అమెరికా, ఇజ్రాయిల్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. పాలస్తీనాను బ్రిటన్ అధికారికంగా దేశంగా గుర్తించింది. ఈ మేరకు బ్రిటన్ ప్రధానమంత్రి కెయిర్ స్టార్మర్ ఒక వీడియో సందేశాన్ని ఆదివారం విడుదల చేశారు. పాలస్తీనీయులు, ఇజ్రాయిల్ పౌరుల్లో శాంతిస్థాపన ఆశలను పునరుద్ధరించేందుకు, ద్విదేశ పరిష్కారం కోసం ఈ మేరకు చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. కెనడా, ఆస్ట్రేలియా సైతం ఈ మేరకు ప్రకటన చేశాయి. గాజాలో కాల్పుల విరమణకు, ఐక్యరాజ్య సమితి సాయం అనుమతికి, దీర్ఘకాలిక శాంతికి ఇజ్రాయిల్ అంగీకరించకపోతే.. పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని జులైలోనే స్టార్మర్ ప్రకటించారు. ఇటీవల బ్రిటన్ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్.. స్టార్మర్ ప్రభుత్వ ప్రణాళికలను వ్యతిరేకించారు. ఈ విషయంలో ప్రధాని స్టార్మర్‌తో విభేదాలు ఉన్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు 140కి పైగా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. త్వరలోనే ఫ్రాన్స్ తదితర దేశాలూ ఈ మేరకు ప్రకటనలు చేసే అవకాశముంది.

పాలస్తీనాలో యూదులకు జాతీయ నివాసం ఏర్పాటు చేస్తామని 108 ఏళ్ల క్రిందట చేసిన విదాదస్పద 'బల్ఫోర్ ప్రకటన', అలాగే 77 ఏళ్ల కిందట పాలస్తీనాలో బ్రిటీష్ స్వాధీన భూభాగంలో ఇజ్రాయిల్ ఏర్పాటు అనంతరం ఇప్పుడు బ్రిటన్ చేసిన ప్రకటన చరిత్రాత్మకమైనది. ఇన్నాళ్లూ పాలస్తీనా స్వయం ప్రతిపత్తిని గుర్తించకుండా బ్రిటన్ తొక్కిపెడుతూ వస్తోంది. ఇప్పుడు సుదీర్ఘకాల నిర్ణయాన్ని మార్చుకొని పాలస్తీనాకు గుర్తింపునిస్తూ ప్రకటన చేసింది. మధ్యప్రాచ్యంలో హింసాత్మక వాతావరణం పెరిగిపోతున్న నేపథ్యంలో శాంతియుత వాతావరణానికి దోహదం చేసే చర్యలకు కృషి చేస్తున్నామని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తెలిపారు.

పాలస్తీనా హర్షం: బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా ప్రకటనలపట్ల పాలస్తీనా విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వ్యక్తం చేసింది. పశ్చిమ దేశాలు 'సాహసోపేత' నిర్ణయాలు తీసుకున్నాయని, ఇదే బాటలో అమెరికా లాంటి ఇతర దేశాలు కూడా పయణించాలని కోరింది. ఈ ప్రకటన పట్ల ఇజ్రాయిల్ తన అక్కసు వెళ్లగక్కింది. ఇది ఏకపక్ష ప్రకటన అని వాపోయింది. మరోవైపు గాజాలో ఇజ్రాయిల్ తన అమానవీయ దాడులనుకొనసాగించింది. ఈ దాడుల్లో సాయంత్రం నుంచి ఆదివారం వరకు మరో 55 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. మధ్య గాజాలోని బురేయిజ్‌లో జరిగిన ఇజ్రాయిల్ వైమానిక దాడిలో నలుగురు చిన్నారులు, దక్షణ లెబనాన్‌లోని బింట్ జెబెయిల్‌లో జరిగిన వైమానిక దాడిలో మరో ముగ్గురు చిన్నారులు చనిపోయారు.

**జాతి విధ్వంసాన్ని కూడా గుర్తించాలి : జెరిమి కార్బిన్**

పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ బ్రిటన్ ప్రధాని చేసిన ప్రటకనను బ్రిటన్ లేబర్ పార్టీ మాజీ నాయకులు జెరిమి కార్బిన్ స్వాగతించారు. పాలస్తీనా గుర్తింపు కోసం నిర్విరామంగా పనిచేసినవారందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఇక గాజాలో పాలస్తీని యన్లను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ చేస్తున్న జాతి విధ్వంసాన్ని కూడా గుర్తించాలని ఆయన కోరారు. మానవత్వంపై జరుగుతున్న అమానవీయ దాడులను అడ్డుకోవాలని, ఇజ్రాయిల్‌కు జరుగుతున్న ఆయుధ సరఫరాను అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



ఇజ్రాయిల్ మారణకాండపై ప్రజాగ్రహం: ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనియన్లకు సంఘీభావం వెల్లువెత్తుతోంది. ఆగేయ యూరప్‌లోని బోస్నియా-హెర్జెగోవినాలో గతనుంచి ప్రజలు వివిధ రూపాల్లో ఇజ్రాయిల్ మారణకాండను ఖండిస్తూ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. రాజధాని నగరమైన సారాజేవోలో పాలస్తీయన్లకు మద్దతుగా అక్కడి ప్రజలు సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు.

ఇజ్రాయిల్ మారణకాండపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మేం కూడా ఇదే విధంగా యుద్ధ భయానక పరిస్థితులను ఎదుర్కొన్నాం. కాబట్టి గాజాప్రజలపట్లమాకు సానుభూతి ఉంది'. అనిగళమెత్తారు. ప్లకార్డులు,బ్యానర్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇజ్రా యిల్ యుద్ధాన్ని ఆపాలని, అమాయకుల ప్రాణాలు కాపాడేవిధంగా ప్రపంచదేశాలు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.


## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి


కమాన్ పూర్: రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించినప్పుడు మంచి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. కమాన్ పూర్ మండలంలో గల పెంచికలపేట గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట క్షేత్రాలను సందర్శించడం జరిగింది ఇట్టి సందర్శనలలో వరిలో ఆకునల్లి ఉధృతిని గమనించడం జరిగింది, ఆకు నల్లి ఆశించిన వరి పైరు గమనించినట్లయితే ఆకులపై ముదురు గోధుమ నుండి పసుపు రంగులోకి పౌడర్ చల్లిన విధంగా మచ్చలు ఏర్పడతాయి. దీనిఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఆకులు పండు వారి పత్ర హరితాన్ని కోల్పోయి పైరు పసుపు నుండి ముదురు గోధుమ రంగులోకి మారుతుంది, ఇట్టి ఆకునల్లి ఆశించిన పైరును గమనించినట్లయితే ఆకులపై నల్లి పురుగులు చాలా చిన్నవిగా కదులుతూ కనిపిస్తాయి,దీని నివారణకు గాను రైతు సోదరులు ఒబెరాన్ వంటి మందులను 1ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పైరుపై పిచికారి చేయాలి. అదేవిధంగాకాండం కుళ్ళు ఆశించిన లక్షణాలు గమనించడం జరిగింది. దీని నివారణగాను హెక్సా కొనజల్ 2ఎంఎల్ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలి ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి సతీష్ చంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఏ ఆర్ ఎస్ కూనారం, డాక్టర్ ఈ రజినీకాంత్ శాస్త్రవేత్త అగ్రనమి, డాక్టర్ ఎంరాజేంద్రప్రసాద్ శాస్త్రవేత్త ప్లాంట్ పెథాలజీ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జిరామకృష్ణ మండల వ్యవసాయ అధికారి కమాన్ పూర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్ర రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు

మంథని: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ సాగి అజిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు వరదలతో ప్రజలు సతమతమవుతుండగా యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా వారి సమస్యలు సైట్ ట్రాక్ పట్టించడానికి అర్ధరాత్రి చివరికి సిబిఐ కి అప్పచెప్పి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందాలని కుట్ర చేశారని దానికి మైలేజీ రాకపోవడంతో కవితను పావుగా మార్చుకొని కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# ఆలయాల్లో ధ్వజస్తంభం ఎందుకు ఉంటుందో తెలుసా..?





ప్రతి హిందూ దేవాలయంలో ప్రధాన గోపురం దాటి లోపలికి అడుగు పెట్టగానే మనకు మొదట దర్శనమిచ్చేది 'ధ్వజ స్తంభం'. బంగారు లేదా వెండి తొడుగులతో, గంటలతో అలంకరించబడి నిటారుగా ఉండే ఈ స్తంభం చుట్టూ ప్రదక్షిణ, నమస్కారం చేసిన తర్వాతే మనం మూలవిరాట్టును దర్శించుకోవడం ఆనవాయితీ. కేవలం ఆచారంగా భావించే ఈ ధ్వజస్తంభం వెనుక.. అద్భుతమైన పౌరాణిక, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక రహస్యాలు దాగి ఉన్నాయని మీకు తెలుసా తెలియదా.. అయితేనేమి అవేవో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆగమ శాస్త్రం ప్రకారం, ధ్వజస్తంభానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. దీన్ని కేవలం ఒక కర్రగా కాకుండా విగ్రహ ప్రతిష్ఠతో సమానంగా భావిస్తారు. మన పెద్దలు "దేహమే దేవాలయం" అని చెప్పారు. దాని ప్రకారం ఆలయ నిర్మాణాన్ని మానవ శరీర నిర్మాణంతో పోలుస్తారు. ఇక్కడ ధ్వజస్తంభం ఆలయానికి వెన్నెముక వంటిది. గర్భగుడి ముఖం అయితే, ధ్వజస్తంభం హృదయంగా పరిగణించబడుతుంది. ఇక ఆగమ సంప్రదాయం ప్రకారం.. దైవశక్తి ఐదు రూపాలలో ఐదు చోట్ల ఉంటుంది. అవేంటంటే.. మూలవిరాట్టు (ప్రధాన విగ్రహం), ఉత్సవమూర్తి (ఊరేగింపు విగ్రహం), పాదుకలు, అర్చకుడు, చివరిగా ధ్వజస్తంభంలో. అందుకే ధ్వజస్తంభంను జీవధ్వజం లేదా దారుబేరం అని కూడా అంటారు. భగవంతుని చూపులు నిరంతరం ఈ స్తంభంపై పడటం వలన దీనికి అపారమైన శక్తి లభిస్తుంది. షోడశోపచార పూజా విధానం, నిత్య హారతులు, నైవేద్యాలు వంటి ఉపచారాలు ధ్వజస్తంభానికి కూడా జరగాలి. ధ్వజస్తంభం ఉంటేనే అది ఆలయంగా పరిగణించబడుతుంది. లేకపోతే అది కేవలం మందిరం అవుతుంది. ఇక వైజ్ఞానిక కోణంలో చూసినట్లైతే.. పండితులు, శాస్త్రజ్ఞులు ధ్వజస్తంభాన్ని ఒక శక్తి వాహక వ్యవస్థగా చెబుతారు. ధ్వజస్తంభం యంత్రాలు, మంత్రాల సహాయంతో నిర్మించబడుతుంది. ఇది ప్రకృతిలోని విద్యుత్, అయస్కాంత శక్తిని గ్రహిస్తుంది.

ఇక సైన్స్ ప్రకారం మాత్రం.. ఈ స్తంభం భూమిపై ఉన్నటువంటి అయస్కాంత శక్తిని గ్రహించి దానిని గుడి ప్రాంగణం ద్వారా గర్భగుడిలోకి ప్రసరింపజే స్తుందని చెబుతారు. ఇక భక్తులు గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి, ఆ శక్తి కేంద్రం (ధ్వజస్తంభం) వద్ద కొంత సమయం కూర్చోవడం ద్వారా, ఆ ప్రాంతంలో ఉన్న సానుకూల శక్తి (పాజిటివ్ ఎనర్జీ) వారిలోకి ప్రవేశించి ఉత్తేజపరుస్తుంది. ఇది మానసిక సమస్యలను దూరం చేస్తుంది. ఇక పౌరాణిక నేపథ్యంలో చూసినట్లయితే.. ధ్వజస్తంభం ఆవిర్భావం వెనుక మయూరధ్వజుడు అనే గొప్ప దాత కథ ఉంది. ధర్మరాజు అశ్వమేధ యాగం చేస్తున్నప్పుడు, శ్రీకృష్ణుడు అతని దాన గుణాన్ని పరీక్షించడానికి నిర్ణయించుకుంటాడు. దానితో శ్రీకృష్ణుడు, ధర్మరాజుతో కలిసి వృద్ధ బ్రాహ్మణుల రూపంలో మణిపురం చేరి రాజు మయూరధ్వజుని దర్శిస్తారు. తమ కుమారుడిని పట్టుకున్న సింహం, మయూరధ్వజుని శరీరంలో సగ భాగం తనకు ఆహారంగా కావాలని కోరిందని అబద్ధం చెప్తారు. దానికి మయూరధ్వజుడు వెంటనే అంగీకరించి తన భార్యాపుత్రులతో తన శరీరాన్ని సగానికి కోయమని చెబుతాడు. దానం ఇస్తుండగా.. అతని ఎడమ కంటి నుంచి నీరు కారడం చూసి ధర్మరాజు ఆశ్చర్యపోగా, మయూరధ్వజుడు మాత్రం "నా కుడి భాగం పరోపకారా నికి ఉపయోగపడింది, కానీఆ భాగ్యం తనకెందుకు దక్కలేదని నా ఎడమ కన్ను బాధతో కన్నీరు కారుస్తోంది" అని వివరిస్తాడు. ఇక మయూరధ్వజుని దానశీలతకు మెచ్చిన శ్రీకృష్ణుడు తన నిజరూపాన్ని చూపి అతని కోరిక మేరకు "నీ శరీరం నశించినా నీ ఆత్మ పరోపకా రార్థం ఉపయోగపడేలా, నిత్యం నా ముందు ఉండేలా అనుగ్రహిస్తున్నా ననివరంఇచ్చాడు. ఆనాటి నుంచీ ప్రతి దేవాలయం ముందు మయూర ధ్వజుని గుర్తుగా ధ్వజస్తంభాలు వెలిశాయి. ఈస్తంభాలను ఆశ్రయించిన అతనిఆత్మ నిత్యం దైవ సాన్నిధ్యంలో ఉంటుంది. ముందు ధ్వజస్తంభాన్ని దర్శించి ప్రదక్షిణ చేసిన తర్వాతే ప్రజలు తమ ఇష్టదైవాలను దర్శించుకోవడం సాంప్రదాయంగా మారింది. ధ్వజస్తంభం వల్ల భక్తులకు లభించే గొప్ప సౌలభ్యం ఏమిటంటే భక్తులు ఆలయానికి చేరే సమయానికి వేళ దాటి ఆలయ ద్వారాలు మూసివేసినా దిగులు పడనవసరం లేదు. ధ్వజస్తంభ దర్శనంతోనే దైవ దర్శనం పొందిన ఫలితం లభిస్తుందని మన శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే ధ్వజస్తంభం లేని దేవాలయాన్ని స్వాములు, సన్యాసులు ఆలయంగా పరిగణించరు. మన పూర్వీకులు ఒక ఆచారాన్ని పెట్టారంటే దాని వెనుక కచ్చితంగా గొప్ప సైన్స్, పురాణ నేపథ్యం ఉంటుందనడానికి ధ్వజస్తంభమే ఒక సజీవ నిదర్శనం.

# కాకాణి... ఓవర్... ఇప్పుడు అనిల్



**నెల్లూరు,తెలంగాణ దిశ:** నెల్లూరులో మరో వైసీపీ కీలక నేత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. కూటమి హిట్ లిస్ట్‌లో ఉన్న లీడర్లలో మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ కూడా ఒకరని టీడీపీ నేతలు ఆఫ్ ది రికార్డులో చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఓడినప్పటి నుంచి నెల్లూరుకు దూరంగా ఉంటూ తన పని తాను చేసుకుంటున్నారు అనిల్‌కుమార్ యాదవ్. అయితే లేటెస్ట్‌గా మైనింగ్ కేసులో అనిల్‌కుమార్‌కు ఉచ్చు బిగిసేలా కనిపిస్తోంది. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలతో వందల కోట్లు పోగేశారని ఆరోపిస్తూ నెల్లూరుకు చెందిన వైసీపీ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్నారురుస్తుం మైన్స్ తవ్వకాల్లో నెల్లూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇప్పటికే అరెస్ట్ అయి జైలులో ఉన్నారు. ఇక వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకుడు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు హైదరాబాద్లో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగిస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పుడు శ్రీకాంత్ రెడ్డి వాంగ్మూలం ఆధారంగా అనిల్ కుమార్ యాదవ్‌పై చర్యలు తీసుకుంటే నెల్లూరులోని ముఖ్యమైన ఇద్దరు నేతలు ఇరుక్కున్నట్లేనని అంటున్నారు.అక్రమ క్వార్ట్జ్ తవ్వకాలతో సంపాదించిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి విచారణలో చెప్పారంటున్నారు. లీజు గడువు ముగిసినా రుస్తుం మైన్ నుంచి క్వార్ట్జ్ తీశామని..మాజీ మంత్రి కాకాణి, అనిల్ కుమార్ యాదవ్ అండతో గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో మామూళ్లు వసూలు చేశామని శ్రీకాంత్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చారటటన్ను క్వార్ట్జ్‌కు రూ.7వేల నుంచి రూ.10 వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందని చెబుతున్నారు. మైనింగ్ ద్వారా వసూలు చేసిన డబ్బుతో భారీగా భూములు కొని,వందల ఎకరాల భూమిలో రియల్ వెంచర్లు వేశారనే అలిగేషన్ ఉంది. అక్రమ మైనింగ్ కేసులో ఇప్పటికే 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో కాకాణి 2 నెలలుగా రిమాండ్లో ఉన్నారు. త్వరలోనే అనిల్‌కుమార్ యాదవ్‌కు అరెస్టు చేస్తారని ప్రచారం జరుగుతోంది.మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ముందు నుంచి టీడీపీకి టార్గెట్‌గా ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. 2014లో టీడీపీ పవర్‌లో ఉన్నప్పుడు అపోజిషన్‌లో ఆయన చేసిన హడావుడి ఒక ఎత్తు అయితే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్, పవన్‌ను ఉద్దేశించి అనిల్ కుమార్ చేసిన వ్యాఖ్యలు కూటమి ఇంకా మరిచిపోలేదంటున్నారు.టైమ్ చూసి.. అన్ని ఆధారాలు దొరికినప్పుడు ఏదో ఒక కేసులో అనిల్‌కుమార్‌ను రౌండప్ చేస్తారని కూటమి పవర్‌లోకి వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది. అయితే శ్రీకాంత్‌రెడ్డి అరెస్ట్‌తో అనిల్ కుమార్ వసూళ్ల దందా..అక్రమ మైనింగ్ వ్యాపారం మొత్తం వెలుగులోకి వచ్చిందని అంటున్నారు. పక్కా ఆధారాలు దొరికాయని.. శ్రీకాంత్‌రెడ్డి వాంగ్మూలంతో అనిల్‌కుమార్ ఇరికిపోవడం పక్కా అన్న ప్రచారం బయలుదేరింది. ఈనేపథ్యంలోనే ఈ వీకెండ్‌లో అనిల్‌కుమార్ అరెస్ట్ ఉండొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏం జరగబోతుందో చూడాలి మరి.

# బ్రిటన్‌తో ఒప్పందం.. ప్రజారోగ్యానికి దెబ్బ

## అధిక కొవ్వు, చక్కెర ఉత్పత్తులపై సుంకాలు రద్దు



న్యూఢిల్లీ : బ్రిటన్‌తో ప్రధాని నరేంద్ర మోడి కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతీయుల ప్రజారోగ్యాన్ని దెబ్బతీయనుందనే ఆందోళనలు నెలకొన్నాయి. ఈ ఒప్పందం బ్రిటన్ నుండి బిస్కెట్లు, చాక్లెట్లు, సాఫ్ట్ డ్రింక్స్ వంటి అధిక కొవ్వు, చక్కెర, ఉప్పు (హెచ్ఎఫ్ఎ స్ఎస్) ఉత్పత్తులను సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి అనుమతించింది. దీనివల్ల ఈ ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. తక్కువ ధరలు, మార్కెటింగ్, ప్రకటనల ప్రచారాలతో ఈ ఉత్పత్తుల వినియో గం అమాంతం పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇవి ముఖ్యంగా ఊబకాయం, మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులను పెంచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు మెక్సికో గుణపాఠం..: మెక్సికో, అమెరికా, కెనడా మధ్య 1992లో నార్త్ అమెరికన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరిగింది. అనంతరం మెక్సికో బలమైన ప్రజారోగ్య రక్షణ చర్యలను అమలు చేయడంలో విఫలమైంది. దీంతో చౌకగా సాఫ్ట్ డ్రింక్స్, స్నాక్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్ దిగుమతులు భారీగా పెరిగాయి. హెచ్ఎఫ్ఎస్ఎస్ ఉత్పత్తుల వినియో గం పెరిగింది. ఫలితంగా మెక్సికోలో ఊబకాయం, మధుమేహం వంటి ఆహార, సంబంధిత వ్యాధులు విపరీతంగా పెరిగాయి. దీన్ని అధిగమించడానికి 2014లో మెక్సికో 'సోడాటాక్స్', ప్యాకెట్లపై హెచ్చ రిక లేబుల్స్‌వంటి కఠిననియంత్రణలను ప్రవేశపెట్టింది. తద్వారా ఈ సమస్యను కొంత నియంత్రించగలిగింది. బ్రిటన్‌లో హెచ్ఎఫ్ఎస్ ఎస్ఉత్పత్తులపై కఠిన నియంత్రణలుఅమల్లో ఉన్నాయి. అక్కడి అహార ఉత్పత్తుల ప్యాకింగ్‌లపై కొవ్వు, చక్కెర, ఉప్పు స్థాయిలను రంగుల ద్వారా సూచిస్తుంది. ఇది వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఎంపిక లు చేసుకోవడానికి, అప్రమత్తంగా ఉండటానికి సహాయ పడుతాయి.భారత నియంత్రణ సంస్థలు విఫలం: మెక్సికో, యుకె తరహాలో భారత్‌లో ఇలాంటి నియంత్రణలు లేకపోవడం లేదా ఉన్నవి సమర్థవంతంగా అమలు కాకపోవడం ఆందోళన కలిగించే అంశం. ఇక్కడ జంక్ ఫుడ్ ప్రకటనలపై ఎలాంటి బైండింగ్ ఆంక్షలు లేవు. పిల్లలను లక్ష్యంగా చేసుకునే చాకిలేట్ల వంటి ప్రకటనలపై నియంత్రణలు సమర్థవంతంగా అమలు కావడం లేదు.

భారత్‌లో తప్పుదారి పట్టించే ప్రకటనలను గుర్తించడంలో లేదా శిక్షలు విధించడంలో నియంత్రణ సంస్థలు విఫలమవుతున్నా యి. బ్రిటన్ ఉత్పత్తుల దిగుమతి, వినియోగం పెరగడం వల్ల ప్రజారోగ్యానికి సవాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. యుకెలో ఉన్నట్లుగా బలమైన నియంత్రణలు, ప్యాకెట్లపై హెచ్చరిక సమాచా రం, ప్రకటనలపై ఆంక్షలు, పన్నుల వంటి చర్యలు భారత్‌లోనూ అమలు చేయకపోతే, మెక్సికోలో చూసినట్లుగా ఆరోగ్య సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## రోజూ పరగడుపునే 2 తులసి ఆకులను

# నమిలి తినడం మరిచిపోకండి..

సాధారణంగా చాలా మంది ఇండ్లలో తులసి చెట్టు ఉంటుంది. హిందువులు తులసి చెట్టును పవిత్రంగా భావించి పూజలు కూడా చేస్తుంటారు. అయితే ఆయుర్వేదంలో తులసికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. దీన్ని క్వీన్ ఆఫ్ హెర్బ్స్‌గా పిలుస్తారు. ఈ మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాలను తయారు చేయడంలోనూ తులసి ఆకులను ఉపయోగిస్తారు. తులసి ఆకులను 2 లేదా 3 తీసుకుని రోజూ ఉదయం పరగడుపునే నమిలి తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తులసి ఆకుల్లో అడాప్టొజెనిక్ గుణాలు ఉంటాయి. అంటే ఈ ఆకులను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట ప్రశాంతంగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

సీజనల్ వ్యాధులకు చెక్..: తులసి ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధికంగా ఉంటుంది. యూజినాల్ అనే సమ్మేళనం కూడా అధికంగానే ఉంటుంది. అందువల్ల తులసి ఆకులు యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. తులసి ఆకులతో తయారు చేసే ఔషధాలను శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు సైతం ఉపయోగిస్తున్నారు. ఈ ఆకులను తింటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి.

దయాబెటిస్ ఉన్నవారికి..: తులసి ఆకులను పరగడుపునే తింటుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. ఈ ఆకులను తినడం వల్ల పలు జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. దీంతో అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకులను తినడం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపిస్తుంది. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఈ ఆకులను పరగడుపునే తింటుంటే మలబద్దకం తగ్గుతుంది. షుగర్ ఉన్నవారికి తులసి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారు రోజూ ఈ ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

దంతాలు, చిగుళ్లకు..: తులసి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉన్న కారణంగా గుండెకు ఎంతో మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. తులసి ఆకులను నోట్లో వేసుకుని బాగా నమిలి తింటుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది.

# ప్రొఫెసర్ ఎంత పనిచేశాడో...?

హైదరాబాద్, : హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన పొరపాటుతో 138 మంది విద్యార్థులు తమ చివరి సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సబ్జెక్టు జవాబు పత్రాలను తప్పు ప్రశ్నపత్రంతో దిద్దడమే దీనికి కారణం. ఓ విద్యార్థి ఫిర్యాదుతో తప్పును గుర్తించిన అధికారులు, సరిచేసిన ఫలితాల ను ప్రకటించారు. దీంతో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణుల య్యారు, అయితే ప్రొఫెసర్ నిర్లక్ష్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన చిన్న తప్పు కారణంగా మూడు కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. పరీక్షా ఫలితాలు ఆలస్యంగా వెలువడ టం, అందులోనూ తమ పిల్లలు కీలకమైన సబ్జెక్టులో ఫెయిల్ కావటం తెలిసి తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. ఓ విద్యార్థి చేసిన ఫిర్యాదుతో పొరపాటును అధికారులు గుర్తిం చిన అధికారులు ఫలితాలను సరిచేసి తిరిగి ప్రకటించారు.వివరాల్లోకి వెళితే.. గత నెలలో జరిగిన జేఎన్‌టీయూ బీటెక్ నాలుగో ఏడాది రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఈ నెల 17న విడుదల చేశారు. ఈ ఫలితాల్లో చివరి ఏడాదిలో ఉండే క్రెడిట్ బేస్డ్ సబ్జెక్ట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ లో శ్రీదత్త, మల్లారెడ్డి, షాదన్ కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థులు కీలకమైన సబ్జెక్టులో ఫెయిల్ అవ్వడం వారిని తీవ్ర మనోవేదనకు గురిచేసింది. దీనివల్ల తమ భవిష్యత్తు, ఉన్నత విద్య అవకాశాలు దెబ్బతింటాయని ఆవేదన చెందారు.శ్రీదత్త కాలేజీకి చెందిన ఒక విద్యార్థికి ఈ ఫలితాలపై అనుమానం వచ్చి జేఎన్‌టీయూ పరీక్షల విభాగానికి మెయిల్ చేశాడు. ఇఎం సబ్జెక్టులో ఇంతమంది ఫెయిల్ అవ్వడానికి అవకాశం లేదని, మరోసారి ఫలితాల ను చెక్ చేయాలని కోరాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఫలితాల ను తనిఖీ చేయగా.. నిజంగానే 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించారు.

ఆ తర్వాత వారి జవాబు పత్రాలను పరిశీలించ గా.. వాటిని దిద్దిన ప్రొఫెసర్ ఘోరమైన పొరపాటు చేసినట్లు తేలింది. పరీక్ష ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో వేర్వేరు ప్రశ్నపత్రాలతో ఎగ్జామ్ నిర్వహించారు. అయితే ఆ ప్రొఫెసర్ ఉదయం ప్రశ్నపత్రంతోనే సాయంత్రం సెషన్ జవాబు పత్రాలను కూడా దిద్దినట్లు గుర్తించారు.ఈ తప్పిదాన్ని గుర్తించిన వెంటనే.. అధికారులు సాయంత్రం ప్రశ్నాపత్రంతో జవాబు పత్రాలను మళ్ళీ దిద్దించారు. ఫలితంగా, ఫెయిల్ అయిన

విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. గురువారం రాత్రి సరిచేసిన ఫలితాల ను తిరిగి ప్రకటించారు. ఈ వార్త తెలియగానే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

ఒక ప్రొఫెసర్ నిర్లక్ష్యం కారణంగా ఇంతమంది విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురికావడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జేఎన్‌టీయూ పరీక్షల పర్యవేక్షణలో లోపాలను ఎత్తి చూపిందని అంటున్నారు.

# ఇదా 'సంక్షేమం'?



రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని నిలదీయడంతో సాంఘిక సంక్షేమ వసతి గృహాల దుస్థితి మళ్లీ చర్చల్లోకి వచ్చింది. పేద విద్యార్థులకు కనీస వసతులు కల్పించటంలో మన పాలకులు ఎంత నిర్లక్ష్యంగా, నిర్లిప్తంగా వ్యవహరిస్తారో చెప్పటానికి హైకోర్టు ధర్మాసనం ఉదహరించిన లెక్కలే సాక్ష్యం. మచ్చుకు ఐదు హాస్టళ్లను పరిశీలిస్తేనే ఇన్ని వైఫల్యాలూ, విస్తు పోయే విషయాలూ బయటపడ్డాయి. మారుమూల మండలాల్లో, గిరిజన ప్రాంతాల్లో వసతి గృహాలను సందర్శిస్తే మరిన్ని దుర్భర పరిస్థితులు కళ్లకు కడతాయి. నామమాత్రపు నిధుల కేటాయింపుతో, అరకొర వసతుల కల్పనతో సంక్షేమ విద్యార్థులు ఎలాంటి సమస్యల మధ్య చదువుకోవాల్సి వస్తుందో తెలిసొస్తుంది. అసలు ఇవి చదువుకు ఆసరా కేంద్రాలా ? లేక చిన్నపాటి కారాగారాలా ? అన్న సందేహాన్ని కలిగిస్తాయి. రాష్ట్రంలోని దాదాపు ఐదు వేల సంక్షేమ హాస్టళ్లలో ఆరు లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యార్థుల కోసం ఎన్ని నిధులు కేటాయిస్తున్నారో, ఏయే వసతులు కల్పిస్తున్నారో, క్షేత్రస్థాయి పరిస్థితులు ఎలా ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియంది కాదు. రెండొందల మంది విద్యార్థులకు రెండే టాయిలెట్లు ఉండడం, 16 మంది విద్యార్థులు ఒకే గదిలో పడుకోవాల్సి రావడం హైకోర్టు నియమిత బృందం పరిశీలనలో వెల్లడైన నిజాలు. ఆ కమిటీ సందర్శించని వేలాది హాస్టళ్లలోనూ ఇదే దుస్థితి ఏళ్ల తరబడి కొనసాగుతోంది. చుట్టూ రక్షణ గోడ లేకపోవడం, వాష్‌రూముల కొరత, తాగునీటి ఇబ్బందులు, స్నానానికి సమీప వాగులను ఆశ్రయించటం, అన్నంలో పురుగులు, కిటికీలు తలుపులూ సరిగ్గా లేని గదులూ.. రాష్ట్రంలో ఏ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించినా ఇందులో రెండో, మూడో సమస్యలు తారసపడకుండా ఉండవు. చలికాలంలో నేల మీద పడుకొని గజగజా వణకటం తప్ప వేరే ఏర్పాట్లు లేని వసతి గృహాలు ఎన్నో! 'మీ పిల్లలనైతే ఇలాగే పడుకోబెడ తారా?' అంటూ హైకోర్టు ధర్మాసనం సంబంధించిన అధికారులను, తద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయటంలో ఆవేదనతో కూడిన ఆగ్రహం ఉంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వమూ, అధికార యంత్రాంగమూ నిండు మనసుతో స్వీకరించి, తదనుగుణంగా స్పందిస్తాయా అన్నది సందేహమే! ఎందుకంటే- స్వయంగా హైకోర్టు ఇలా జోక్యం చేసుకొని, ప్రశ్నించటం, పరిస్థితిని చక్కదిద్దమని ఆదేశించటం ఇదే మొదటిసారి కాదు. గతేడాది కూడా ఒక కేసులో తీర్పునిస్తూ- సంక్షేమ హాస్టళ్లను ఎంత బాధ్యతాయుతంగా నిర్వహించాలో చాలా వివరణాత్మకంగా సూచనలు చేసింది. వాటిని ఆచరించటంలో పాలకుల పట్టింపులేని తనం నేటికీ కొనసాగుతూనే ఉంది.

నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాక %-% సంక్షేమానికి కోత పెట్టటం, కార్పొరేట్లకు దోచి పెట్టటం ప్రభుత్వాలకు ఒక అలవాటుగా మారిపోయింది. ఇందులో భాగమే అరకొర నిధులతో హాస్టళ్లను నిర్వహించటం, విద్యార్థులు అవస్థలతో సతమతమవుతున్నా తమకేమీ పట్టనట్టు వ్యవహరించటం. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థి సంఘాలు హాస్టళ్లలో సర్వేలు నిర్వహించి, సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తున్నాయి. ఇప్పుడు హైకోర్టు ప్రస్తావించిన సమస్యలు వంటి వాటినే సోదాహరణంగా అధికారుల ముందు ఏకరువు పెడుతున్నాయి. యూనివర్సిటీల్లో, ట్రిపుల్ ఐటిల్లో, సంక్షేమ హాస్టళ్లలో కొలువై ఉన్న సమస్యలపై ఏటా విద్యార్థులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. చదువుకోవాల్సిన విద్యార్థులు కనీస వసతులపై పోట్లాడాల్సిన స్థితిలోకి ప్రభుత్వ నిర్వాహకమే నెట్టి వేస్తోంది. హైకోర్టు తాజా జోక్యంతోనైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలి. విద్యార్థులు నిశ్చింతగా చదువుకునే వాతావరణాన్ని కల్పించాలి. జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలి. హాస్టళ్లకు రక్షణ గోడలు, అవసరమైనన్ని మరుగుదొడ్లు, గదులుబీ విద్యార్థినులకు ప్రత్యేక రక్షణ వంటివి ఏర్పాటు చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలి. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను మొక్కుబడిగా తీసుకోకుండా- మెరుగైన సమాజ నిర్మాణానికి అది అత్యంత కీలకమైన బాధ్యతగా తీసుకోవాలి. అప్పుడే బడుగు, బలహీన వర్గాల బతుకుల్లో విద్యా ప్రకాశం వెల్లివిరిస్తుంది.

## దారి మళ్లుతున్న

# ఇందిరమ్మ ఇసుక..?!


**కరీంనగర్,తెలంగాణ దిశ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తరలించే వేసులుబాటు కల్పించింది. ఈ నిబంధనలను ఆసరాగా చేసుకొని కొంతమంది జేబులు నింపుకుంటున్నారు. వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలోని మూసి వాగు నుండి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పేరిట పరిమిషన్ తీసుకొని వేరొక చోట అమ్ముకొని దళారులు సొమ్ము చేసుకుంటున్నారు.అక్రమంగా తరలించి మార్కెట్లో విక్రయించి సొమ్ము కూడాబెట్టుకుంటున్నారు. ఇదంతా తెలిసినప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు పంచాయతీ కార్యదర్శి ఇల్లు మంజూరైనట్లు తహసిల్దార్ కు తెలియజేస్తారు. దీంతో తహసిల్దార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వ్యక్తికి ఇసుక కొరకు అనుమతులు ఇస్తారు. అనుమతి తీసుకున్న వారికి మాత్రమే ఇసుకను తరలించాలని నిబంధనలు ఉంటాయి.కానీ అనుమతి ఒకచోట అన్లోడింగ్ మరొకచోట చేస్తూ దళారులు ధనార్జనే ధ్యేయంగా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. మండలంలోని రావులపెంట వాగు నుంచి గత కొద్ది రోజులుగా ఇందిరమ్మ ఇళ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా పగలు రాత్రి తేడా లేకుండా అధికారుల కనుసన్నల్లోనే సాగుతుందని స్థానికులు బాహాటంగానే చెబుతున్నారు.అనుమతుల పేరిట ఆదివారం కూడా జోరుగా ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రకృతి సంపదను దర్జాగా దోచుకుపోతున్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఊపందుకోవడంతో ఇసుక ధరలకు రెక్కలు వచ్చాయి. రోజురోజుకు ఇసుక ధరలు పెరుగుతుండడంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారింది. మూసి వాగు నుంచి ఇందిరమ్మ ఇళ్ల పేరిట ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇల్లు నిర్మించుకునే క్రమంలో దగ్గరలోని వాగు నుంచి పర్మిషన్ తీసుకుంటే.. రూ . 2500 ట్రాక్టర్ ఇసుక విక్రయించాల్సి ఉంది.కానీ అక్రమంగా రూ .500 నుంచి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. ట్రాక్టర్ యజమానులు పర్మిషన్ల సాకుతో సాకుగా చూపుతూ ఇతరులకు ఒక్కొక్క ట్రాక్టర్ కు రూ.5000 వేల చొప్పున అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అదనంగా 2000 రూపాయలు రావడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు లను వదిలేసి బయటి వ్యక్తులకు ఇసుక విక్రయించేందుకు ట్రాక్టర్ యజమానులు మొగ్గుచూపుతున్నట్లు ప్రజలు బహిరంగంగానే చర్చిం చుకుంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకుని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇసుక అందేలా చూడాలని ఇందిరమ్మ లబ్ధిదారులతోపాటు, ప్రజలు కోరుతున్నారు.

# అజార్ హోంశాఖ కోసం పట్టు పట్టారా..?



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖతో పాటు, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శా ఖను కేటాయించడం జరిగింది. శాఖ కేటాయంపులో జాప్యానికి కా రణాలేంటి. క్రికెట్ టీంలో అజారుద్దీన్‌కు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ (బ్యాట్స్‌మెన్)గా గుర్తింపు ఉంది. ఇప్పుడు రేవంత్ సర్కార్‌లో కూడా కీలక శాఖనే తనకు ఇవ్వాలని మాజీ క్రీడాకారుడు అజారుద్దీన్ పట్టుబడుతున్నట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడాహోంశాఖను మైనార్టీ వ్యక్తి అయిన మహమూద్ అలీకి మాజీ సీఎం కేసీఆర్ కట్టబెట్టారు. అదే తరహాలో కీలక హోంశాఖ తనకు ఇవ్వాలని అజారుద్దీన్ పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చినట్లు సంకేతాలు పంపినట్లు అవుతుందన్నది అజార్ వాదన. అయితే, సీఎంరేవంత్ రెడ్డి మాత్రం మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు, క్రీడా శాఖను ఇవ్వాల ని, అవసరం అయితే మరో శాఖను ఇచ్చేందుకు సిద్ధమని అజార్‌కు ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం సామా జిక సమీకరణాల వల్ల కీలకమైన హోం శాఖను కేటాయించడం కుదరదని తేల్చిచెప్పిన ట్లు తెలుస్తోంది. అయితే, తనకు హోం శాఖనే ఇవ్వాలని అజారుద్దీన్ పట్టుబట్టారని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. హోం శాఖ ఇవ్వడం కష్టమని, అందుకు చాలా సమీకరణాలు అడ్డు వస్తున్నా యని ఏఐసీసీ ముఖ్య నేతల ద్వారా కూడా అజార్‌కు రేవంత్ రెడ్డి నచ్చచెప్పించినట్లు సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ కారణంగానే అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించారగత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ స్థానం నుండి పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్‌కు మంత్రిపదవి ఇవ్వడం పట్ల పార్టీలోని సీనియర్ నేతలు తీవ్ర అసం తృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల నేపథ్యం (నేపథ్యంలో)లోఈనిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని నచ్చచె బుతున్నా, తమ సేవలకు గుర్తింపు ఇవ్వరాఅని సదరు సీనియర్లు రేవంత్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం.అయితే, ఇలాంటి పరిస్థితుల్లో హోం శాఖ వంటి కీలక శాఖను అజార్‌కు కట్టబెడితే అగ్నికి ఆజ్యం పోసినట్లు అవుతుందేమో అన్న ఆలోచనలోసీఎం రేవంత్ ఉన్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం మంత్రి వాకిటి శ్రీహరి నిర్వహిస్తున్న క్రీడా శాఖను, మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్ నిర్వహిస్తోన్న మైనార్టీ సంక్షేమ శాఖను వారినుండి తీసి అజారుద్దీన్‌కు ఇవ్వాలని, వారిద్దరికీ ఇతర శాఖలను కేటాయిం చాల్సిన అవసరం ఉందని పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ వద్ద హోం శాఖ, విద్యా, మున్సిపల్, వాణిజ్య పన్నులు వంటి కీలక శాఖలు ఉన్నాయి. మంత్రుల మధ్య శాఖల మార్పువంటి అంతర్గత సమీకరణాల దృష్ట్యా అజార్‌కు తానుకోరిన హోం శాఖ బదులు మైనార్టీ శాఖతో పాటు తన వద్దే ఉన్నపబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను సీఎం కట్టబెట్టినట్లు తెలుస్తోంది. మైనార్టీ ఓటర్లను ప్రభావితం చేయడం ద్వారా ఉపఎన్నికల్లో తమకు లబ్ధి కలుగుతుంద న్నది హస్తం నేతల వ్యూహం. అయితే, అజారుద్దీన్‌కు కేటాయించే శాఖల ద్వారా మైనార్టీ ఓట్లను కొల్లగొట్టాలన్న ఆలోచనలో ఆ పార్టీఉంది. అయితే, అజారుద్దీన్ హోం శాఖ కోసం పట్టుబట్టడం, ఇందుకు విముఖంగా రేవంత్ రెడ్డి ఉండటం వంటి కారణాల వల్ల శాఖ కేటాయింపులో కొంత జాప్యం జరుగుతోందనిచెబుతున్నారు.

జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో అజార్‌కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా గంపగుత్తగా మైనార్టీ ఓట్లు పొందడమే తమ లక్ష్యం అని, శాఖ కేటాయింపు వల్ల ఏదైనా బూమరాంగ్ (బూమ్ రాంగ్) అవుతే అది రివర్స్ స్వింగ్ అయి తామేక్లీన్ బౌల్డ్ కావాల్సి వస్తుందని హస్తం నేతలు విశ్లేషిస్తు న్నారు.ఈ ఉపఎన్నిక వ్యూహంలో భాగంగానే మంత్రి అజారుద్దీన్‌కు మైనార్టీశాఖ తోపాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించినట్లు చెబుతున్నారు. హోంశాఖకావాలని పట్టుబట్టడం, పార్టీలో సీనియర్ల అభిప్రాయా లు, సామాజిక సమీకరణాలు,ప్రస్తుత మంత్రుల శాఖల పునఃకేటాయింపువంటి కారణాల వల్లనే అజారుద్దీన్ కు హోం శాఖనుకేటాయించలేని పరిస్థితి తలెత్తింది. మైనారిటీ వర్గానికిమంత్రి పదవి దక్కినప్పటికీ, నాలుగు రోజులై నా శాఖ కేటాయించలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేసే అవకాశం ఉన్నందునఅజారుద్ధీన్ కుమై అయితే, సీఎం రేవంత్ రెడ్డితాను కోరుకున్నట్లు మంత్రి అజారుద్దీన్‌కు హోం శాఖ కాకుండా ఇతర శాఖలను కేటా యించడం జరిగినట్లు అర్థం అవుతోంది...!



## కేరళ అమ్మాయి, అమెరికా అబ్బాయి.. ఫ్రాన్స్‌లో ప్రేమ - భారత్‌లో పెళ్లి..

ప్రేమించుకోవడానికి దేశాలు, సంస్కృతులు, భాషలు లాంటి హద్దులు ఉండవని మరోసారి రుజువైంది. అగ్రరాజ్యం అమెరికా కు చెందిన యువకుడు, కేరళ రాష్ట్రానికి చెందిన యువతి ఫ్రాన్స్ లో ప్రేమించుకున్నారు.వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నారు.

యువతి కోరిక మేరకు భారత్‌లో వివాహ బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. వివరాల్లోకి వెళితే.. కేరళ రాష్ట్రం ఎర్నాకుళంకు జిల్లాకు చెందిన అంజలి, అమెరికా వాసి అయిన రాబర్ట్ వెల్స్ మూడేళ్ల క్రితం ఫ్రాన్స్‌లో ఒకరికి ఒకరు పరిచయం అయ్యారు. ఇద్దరూ ఉన్నత విద్యాభ్యాసం కోసం అక్కడికి వెళ్లారు. ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహం కొద్ది కాలానికే ప్రేమగా మారింది. ఆ తర్వాత తమ ప్రేమ విషయాన్ని ఇరుకుటుంబాల పెద్దలకు చెప్పి వారి అంగీకారం పొందారు.ఈ క్రమంలో ఓనం పండగ సందర్భంగా ఇద్దరూ అంజలి స్వస్థలమైన కొచ్చికి వచ్చారు.

స్థానిక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రత్యేక వివాహ చట్టం కింద పెళ్లి చేసుకున్నారు. వధూవరులిద్దరూ కేరళ సంప్రదాయ వస్త్రధారణలసబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడవారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివాహం అనంతరం రాబర్ట్ స్వయంగా అందరికీ మిఠాయిలు పంచి తన సంతోషాన్ని పంచుకున్నారు.

# మంథని మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల బెడద



**మంథని,తెలంగాణ దిశ :**మంథని మున్సిపాలి టీపరిధిలోని పలువార్డుల్లో వీధి కు క్కలు సైర విహారం చేస్తున్నాయి. పెద్ద ఎత్తున గుంపులుగా తిరుగు తు రాత్రి అంతా మొరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా దారిన వెళ్తున్న వారిని కరుస్తూ పలువురిని ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా నిన్న మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు రజక వీధిలో కొల్లూరి సమ్మయ్యమరియు అనీల్ అనే యువకుడిపై ఓవీధి కుక్క దాడి చేసికాళ్ల పిక్కలను కొరికింది. దాంతోభాదితులుమంథని ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసుకొని చికిత్స పొందుతున్నారు. మంథని మున్సిపల్ పరిధిలో గల పలు వార్డుల్లో అనేక వీధులతో పాటు 7వ వార్డులోని భగత్ నగర్, ఉస్మాన్ పుర, దొంతుల వాడ, రావుల చెరువు కట్ట, విశ్వ బ్రాహ్మణ వీధి, రజకవాడలో పెద్ద ఎత్తున కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తు, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వీధి కుక్కల విషయంలో చర్యలు తీసుకోవాలనికోరుతూపెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు, మంథని మున్సిపల్ కమిషనర్ కు గతఆగస్టు నెలలో ఫిర్యాదు చేసిన వీధి కుక్కల అదుపునకు ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం విచారకరం.

ఇప్పటికే వీధి కుక్కల అదుపునకు దేశ స్థాయిలోచర్చలు జరుగుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు కూడా జోక్యం చేసుకొని దేశంలో ఉన్న పలు రాష్ట్రాలకు వీధి కుక్కల అదుపు కోసం పలు మార్గదర్శకాలు, ఆదేశాలు ఇటీవల జారీ చేయగా, దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అఫిడవిట్ దాఖలు చేసింది. కాగా మంథని మున్సిపాలిటీలో మాత్రం రోడ్లపై పశువుల అదుపు కోసం పది వేల రూపాయలు ఫైన్ అంటూ ప్రకటనలు జారీ చేస్తూ హంగామా చేస్తున్న స్థానిక అధికారులకు మాత్రం ప్రజలకు ప్రాణసంకటంగా మారిన కుక్కలు, కోతుల విషయంలో నిర్లక్ష్యం వహించడంపై పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ సర్కారు బడుల్లో కంప్యూటర్ టీచర్లు..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత కంప్యూటర్ టీచర్ల (ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్ల) నియామకానికి పచ్చజెండా ఊపింది. రాష్ట్రవ్యాప్తంగా కంప్యూటర్ ల్యాబ్‌లు ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 5 లేదా అంతకంటే ఎక్కువ కంప్యూటర్లు ఉన్న 2,837 పాఠశాలలను అధికారులు గుర్తించారు. ఈ స్కూళ్లలో ఔట్ సోర్సింగ్ విధానంలో ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లను నియమించనున్నారు. తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ (టీజీటీఎస్) ద్వారా త్వరలోనే ఈ నియామక ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.15,000 చొప్పున పది నెలల పాటు గౌరవ వేతనం చెల్లించనున్నారు. ఈ వ్యయాన్ని సమగ్ర శిక్షా నిధుల నుంచి భరించనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో సుమారు 20 ఏళ్ల క్రితం 4,200 పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేసి, ఐదేళ్ల కాలపరిమితితో ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. అయితే, ఆ తర్వాత వారినితొలగించడంతో కంప్యూటర్ ల్యాబ్‌లు నిరుపయోగంగా మారా యి. సరైన పర్యవేక్షణ కొరవడి చాలా కంప్యూటర్లు మూలకు చేరాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు కొత్తగా నియమించే బోధకులు ల్యాబ్‌ల నిర్వహణతో పాటు విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే అమలవుతున్న పలు డిజిటల్ కార్యక్రమాల విజయవంతానికి కూడా ఈ నియామ కాలు దోహదపడనున్నాయి. ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సహకారంతో 1,354 పాఠశాలల్లో అమలు చేస్తున్న 'అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మ్యాథ్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్', ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించిన 'ఖాన్ అకాడమీ' ఆన్‌లైన్ తరగతుల వంటివి సమర్థవంతంగా నడవా లంటే కంప్యూటర్లపై అవగాహన ఉన్న బోధకుల అవసరం ఎంతోఉంది. ఈకొత్త నియామకాలతో ప్రభుత్వ పాఠశాలల్లోని కంప్యూ టర్ ల్యాబ్‌లు తిరిగి తెరుచుకొని, డిజిటల్ విద్యాబోధనకు కొత్త ఊపు వస్తుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు.

# టైప్-5 డయాబెటిస్!

**కొత్త రకం మధుమేహాన్నిఅధికారికంగా గుర్తించిన ఐడీఎఫ్**
**పోషకాహార లోపంతో బాధపడే టీనేజర్లు, యువతకు ముప్పు**



న్యూఢిల్లీ : టైప్ 5 డయాబెటిస్.. కొత్త రకం మధుమేహం ఇది. సన్నగా, పోషకాహార లోపంతో బాధపడే టీనేజర్లకు, యువతకు ఈ డయాబెటిస్ సోకుతుంది. అనేక దశాబ్దాల తర్వాత దీనిని అధికారికం గా గుర్తించారు. అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య (ఐడీఎఫ్) బ్యాంకా క్‌లో నిర్వహించిన ప్రపంచ మధుమేహ కాంగ్రెస్‌లో టైప్ 1, టైప్ 2 డయాబెటిస్‌లకు భిన్నమైన, పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహానికి గుర్తింపునిచ్చి, టైప్ 5 డయాబెటిస్‌గా నామకరణం చేశారు. డాక్టర్ మెరిడిత్ హాకిన్స్‌పరిశోధనల ఫలితంగా దీనిని ప్రత్యేక క్యాటగిరీగా గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 2-2.5 కోట్ల మంది టైప్-5 డయాబెటిస్‌తో బాధపడుతున్నట్టుఅంచనా.వీరిలో అత్యధికులు ఆసియా, ఆఫ్రికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందినవారే.

**ఏమిటీ టైప్-5 డయాబెటిస్ :** టైప్ 5 డయాబెటిస్‌ను పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహం అని పిలుస్తారు. ఇది ముఖ్యంగా బాల్యంలో సన్నగా, సుదీర్ఘ కాలం పోషకాహార లోపంతో జీవించినవారికి సోకుతుంది. టైప్ 2 డయాబెటిస్ ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు సంబంధించినది. కానీ టైప్ 5 డయాబెటిస్ పాంక్రియాస్ దయనీయంగా ఉండటం వల్ల వస్తుంది. అనేక సంవత్సరాలపాటు పోషకాహారం లేకపోవడం వల్ల సోకుతుంది. ఈ వ్యాధి సోకినవారికి తగినంత ఇన్సులిన్‌ను తయారు చేయడం కష్టంగా ఉంటుంది. బ్లడ్ సుగర్ లెవెల్స్‌ను నియంత్రించడానికి ఇన్సులిన్ హార్మోన్ దోహదపడుతుంది. అయితే, టైప్ 2 డయాబెటిస్ రోగుల మాదిరిగా కాకుండా, టైప్ 5 డయాబెటిస్ రోగుల శరీరాలు ఇన్సులిన్‌కు స్పందించే తీరు బాగానే ఉంటుంది. దీనివల్ల టైప్ 1, టైప్ 2 డయాబెటిస్‌లకన్నా టైప్ 5 డయాబెటిస్ భిన్నమైనదిగా గుర్తింపు పొందింది. టైప్ 5 డయాబెటిస్ రోగుల్లో చాలా మందికి ఇన్సులిన్ ఇంజెక్షన్ల అవసరం ఉండకపోవచ్చు. వీరికి ఓరల్ మెడిసిన్స్‌తోనే చికిత్స చేయవచ్చు. దీనివల్ల అల్పాదాయ పరిస్థితుల్లో చికిత్స అందుబాటులో ఉంటుంది.

1950లలోనే గుర్తించినా: పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహాన్ని మొదట 1950లలోనే గుర్తించినప్పటికీ, అంతర్జాతీయ పరిశోధనల్లో దీనికి అంత ప్రాధాన్యం దక్కలేదు. 1985లో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని ప్రత్యేక క్యాటగిరీగా వర్గీకరించింది.

అయితే కానీ 1999లో ఈ క్యాటగిరీని ఉపసంహరించింది. పోషకాహార లోపం లేదా ప్రొటీన్ కొరత వల్ల మధుమేహం వస్తున్నట్లు తెలిపే ఆధారాలు లేవని చెప్పింది. 2010లో డాక్టర్ హాకిన్స్ గ్లోబల్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటుచేసి, దీనిపై పరిశోధనలు జరిపారు. 2022లో ఆమె బృందం జరిపిన అధ్యయనంలో పోషకాహార లోప మధుమేహానికి ఆధారాలు గుర్తించారు.

# సంక్షోభంలో లక్షలాది అమెరికన్‌లు..!



## 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు

వాషింగ్టన్:అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచే స్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొ న్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది.


# పెద్ది మనసు దోచిన చికిరి..




రామ్‌చరణ్ నటిస్తున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇందులో అన్ని ఆటల్లో ఆరితేరిన ఆటకూలీ పాత్రలో రామ్‌చరణ్ కనిపించనున్నారు. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో తెరకెక్కుతున్నది. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ఈచిత్ర గ్లింప్స్‌కు అద్భుతమైనస్పందన లభించింది. ఈనేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా తొలిపాట గురించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ని అందించారు. 'చికిరి చికిరి..'అనే హుక్‌లైన్‌తో సాగే ఈ పాట ప్రోమోను విడుదల చేశారు. ఈ నెల 7న మొత్తం పాటను రిలీజ్ చేయబోతున్నారు.

ఏ.ఆర్.రెహహన్ స్వరపరచిన ఈ పాటలో రామ్‌చరణ్ తన సిగ్నేచర్ మమాస్ స్టెప్స్‌తో అదరగొట్టారు. ఎక్కడో గ్రామీణ ప్రాంతంలో నివసించే కథానాయ కుడు తొలిచూపులోనే నాయికపై మనసుపా రేసకుంటాడు. అక్కడి గ్రామీణ మాండలికంలో చికిరిఅంటే అందమైన అమ్మాయి అని అర్థం. తొలిచూపులోనే తన మనసు దో చిన ప్రియు రాలి మెప్పుపొందే క్రమంలో హీరోపాడే పాట ఇదని చిత్రబృందంపేర్కొంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్ ప్రియురాగా జాన్వీక పూర్‌కనిపించనుంది. ఈ చిత్రానికి నిర్మాణం: వృద్ధి సినిమాస్,నిర్మాత: వెంకట సతీష్‌కిలారు, సంగీతం: ఏ.ఆర్. రెహమాన్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

# సినిమాల్లోకి రోజా.. రీఎంట్రీ - ఏకంగా పదేళ్ల తర్వాత...



ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా తెలుగు, తమిళ్ చిత్ర పరిశ్రమలను ఓ ఊపుఊపిన రోజా ఇప్పుడు మళ్లీ సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇవ్వబోతోంది. దాదాపు 125కు పైగా సినిమాలు చేసిన రోజా,రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత సినీ కెరీర్‌కి గుడ్‌బై చెప్పింది. తరువాత 'జబర్దస్త్' టీవీ షో ద్వారా ప్రేక్షకులకి దగ్గరగా ఉన్న రోజా, మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ షోను కూడా వదిలేసింది. దీంతో ఆమె ఇక మళ్లీ సినిమాలు చేయరని అందరూ భావించారు. కానీ, తాజాగా ఆఅంచనాలు తారుమారయ్యాయి. ఏపీ ప్రభుత్వం మారిన నేపథ్యంలో రోజా మళ్లీ సినిమాలు, టీవీ రంగంలో బిజీగా మారుతోంది. ఇప్పటికే పలుటీవీ షోలలో జడ్జిగా, గెస్ట్‌గా హాజరవుతూ రీ-ఎంట్రీఇచ్చినరోజా ఇప్పుడు సినిమా రంగంలోకికూడా తిరిగి అడుగు పెట్టబోతోంది. తాజాగా తమిళ సినీ పరిశ్రమలో అగ్రనిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై డీ.డి. బాలచంద్రన్ దర్శకత్వంలో లెనిన్ పాండ్యన్ సినిమా రూపొందుతోంది. ఈచిత్రంలో రోజా కీలక పాత్రలో నటిస్తోంది. రోజా రీ-ఎంట్రీ సందర్భంగా నటి ఖుష్బూ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు.ఆ వీడియోలో రోజా 90లలో చేసిన హిట్ సినిమాల క్లిప్స్‌తో పాటు, కొత్త సినిమాకు సంబంధించిన సన్నివేశాలను చూపించారు.

"90క్వీన్ రోజాతిరిగి వస్తోంది!" అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో రోజా డీ-గ్లామరస్ లుక్‌లో,వయసైపోయిన, బాధతో ఉన్న పెద్దావిడ పాత్రలోకనిపించింది. ఈలుక్ చూసిన అభిమానులు రోజా మరోసారి నటనతో ఆకట్టుకోబోతోందని కామెంట్లు చేస్తున్నారు. ఇప్పుడీ రీ-ఎంట్రీతో రోజాతిరిగి వరుసగా సినిమాలు చేస్తుందా అన్నది చూడాల్సిఉంది. అయితే,అభిమానులు మాత్రం ఆమె తిరిగి వెండితెరపై కనిపించబోతుందనే వార్తతో ఉత్సాహంగా ఉన్నారు. చూస్తుంటే రానున్న రోజులలో తెలుగులో కూడా పలు సినిమాలు చేసే అవకాశం ఉందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

# టీజర్‌ని కావాలనే టార్గెట్ చేశారు!




'బింబిసార' సినిమాతో సంచలన హిట్ కొట్టిన యువ దర్శకుడు మల్లిడి వశిష్ఠ, ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవితో 'విశ్వంభర' అనే సోషియో-ఫాంటసీ సినిమాను డైరెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజర్ విడుదల కాగా, ఆ సమయంలో కొంత నెగిటివిటీ ఎదురైనా, ఇప్పుడు వశిష్ఠ తన మాటలతోనే కాకుండా, కంటెంట్‌తోనే గట్టి కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వశిష్ఠ మాట్లాడుతూ.."టీజర్ వచ్చినప్పు డు కొన్ని ట్రోల్స్ వచ్చాయి. కావాలనే నెగిటివ్ ప్రచారం చేశారు. కానీ ట్రైలర్ చూసాక వాళ్లకు నోట మాట రాకపోవచ్చు. సినిమా అయితే అంచనాలకు మించి ఉంటుంది అని స్పష్టం చేశారు. వశిష్ఠ సినిమా కథను కూడా బయటపెట్టాడు . భారతీయ పురాణాల ప్రకారం, పైన ఏడూ, కింద ఏడూ.. మొత్తం 14 లోకాలు ఉంటాయి. అయితే ఈ చిత్రం 15వలోకం అయిన 'విశ్వంభర' చుట్టూ తిరుగుతుంది. ఆ లోకంలో ఉండే నాయిక కోసం హీరో చేసే ప్రయాణమే ప్రధాన కథాంశమని డైరెక్టర్ చెప్పుకొచ్చాడు. చిరంజీవిని ఇప్పటివరకు చూడని లుక్‌లో, మాయాజాలంతో కూడిన ప్రపంచంలో చూపించబోతున్న వశిష్ఠ, ప్రేక్షకులు ఊహించిన దానికన్నా ఎక్కువ మేజిక్ చేస్తానంటున్నాడు. ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తుండగా, కీరవాణి సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టీజర్ తర్వాత గ్రాఫిక్స్ విషయంలో వచ్చిన విమర్శలపై నిర్మాతలు సీరియస్ అయ్యారు. అందుకే హాలీవుడ్ టెక్నీషియన్లను రంగంలోకి దించారు. ఈ సినిమాలో 4,676 షాట్స్ ఉంటాయని వశిష్ఠ చెప్పాడు. గ్రాఫిక్స్ కోసం రూ. 75 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు సమాచారం. ఇది ఇండియన్ సినిమా చరిత్ర లోనే భారీ స్థాయిలో వీఎఫ్‌ఎక్స్ వర్క్ కలిగిన ప్రాజెక్ట్ అవుతుందని చెబుతున్నారు. ఇటీవల విడుదలైన 'విశ్వంభర' ఫస్ట్ సింగిల్ అభిమా నులను ఆకట్టుకుంటోంది. కీరవాణి మార్క్ మ్యూజిక్‌కి ప్రేక్షకుల నుంచిమంచి స్పందనవచ్చి ంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. గ్రాఫిక్స్ పనులు పూర్తికాగానే విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. మెగాస్టార్ అభిమానులు, సోషియో ఫాంటసీ జానర్ ప్రేమికులు ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు.

# సినిమా..

## రష్మిక విజయానందం



అగ్ర తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గత నెలలో నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే తమ నిశ్చితార్థం గురించి విజయ్, రష్మిక ఇప్పటివరకు ఎక్కడా స్పందించలేదు. ఎంగేజ్‌మెంట్ విషయంలో వారు గోప్యతను పాటిస్తున్నట్లు అర్థమవుతున్నది. ఈ ప్రేమజంట ఫిబ్రవరిలో పెళ్లిపీటలెక్కనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రష్మిక మందన్న ఎక్కడకు వెళ్లినా నిశ్చితార్థం తాలూకు ప్రశ్నలే ఎదురవుతున్నాయి. తనతాజా చిత్రం 'దిగర్ల్‌ఫ్రెండ్' ప్రమోషన్‌లో భాగంగా జగపతిబాబు నిర్వహిస్తున్న ఓ టాక్‌షోకు హాజరైంది రష్మిక మందన్న. ఈ సందర్భంగా ఆమె చేతికి ధరించిన నిశ్చితార్థ ఉంగరం అందరి దృష్టిని ఆకర్షించింది.

ఈసందర్భంగా 'విజయ్'అనే పేరున్న ముగ్గురుహీరోలను ఉదహరించిన జగపతి బాబు.. వారితో ఉన్న అనుబంధం గురించి చెప్పమని రష్మికను ఓ సరదా ప్రశ్న అడిగారు.

అందుకురష్మిక..విజయ్ దేవరకొండ అంటేస్నేహం,విజయ్ సేతుపతి అంటేఅభిమానం, దళపతి విజయ్ అంటే తన ఆల్‌టైమ్ అభిమానం అనిచెప్పింది. అప్పుడు జగపతిబాబు 'నువ్వునీజీవితంలో విజయాలతో పాటువిజయ్‌ని కూడా దక్కించుకున్నావ్' అంటూ రష్మికను ఆట పట్టించే ప్రయత్నం చేశారు. చేతికి ఉన్న ఉంగరాల గురించి అడిగినప్పుడు..అవి తన జీవితంలో చాలా ప్రత్యేకమని రష్మిక మందన్న చెప్పుకొచ్చింది.. ఈకార్యక్రమం ఆద్యంతం రష్మిక మందన్న హుషారుగా కనిపించింది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు రష్మిక మందన్న నిశ్చితార్థ శోభతో వెలిగిపోతున్నదంటూ కామెంట్స్ చేశా రు. రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేసిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకురానుంది.

# టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న మోనాలిసా..





కుంభమేళాలో పూసలు అమ్ముతూ సాధారణ జీవితం గడిపిన ఓ అమ్మాయి ఒక్కసారిగా సోషల్ మీడియాలో స్టార్‌గా మారింది. ఆమె పేరే మోనాలిసా. తేనెపట్టు వంటి కళ్లతో, చక్కని చిరునవ్వుతో, అమాయకమైన హావభావాలతో నెటిజన్ల హృదయాలను గెలుచుకుంది. మహాకుంభ్ మేళాలో పూసలు అమ్ముతుండగా ఆమె వీడియోలు వైరల్ కావడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. మధ్యప్రదేశ్‌కి చెందిన మోనాలిసా తన కుటుంబంతో కలిసి మహాకుంభ్‌మేళాకు వెళ్లి పూసల దండలు అమ్ముతుండగా కొందరు వ్యక్తులు ఆమెను వీడియో తీయడంతో ఆ వీడియో నెట్టింట వైరల్ అయింది. ఆక్షణం మోనాలిసా జీవితం మారిపోయింది.

ఆమెఅందం చూసి నెటిజన్లు ఫిదా అయ్యారు. వైరల్ అయిన కొద్దిరోజులకే బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా మోనాలిసాను గుర్తించి తన సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు.

"ది డైరీ ఆఫ్ మణిపూర్" చిత్రంలో మోనాలిసా నటించి వెండితెరపై అరంగేట్రం చేసింది. చిన్న పాత్ర అయినా ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకు ంది. తాజాగా మోనాలిసా తెలుగు సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. ఆమె 'లైఫ్'అనే పాన్ ఇండియా చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.'క్రష్', 'ఇట్స్ ఓకే గురు' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న హీరో చరణ్ సాయి సరసన నటిస్తోంది. 'లైఫ్' సినిమా పూజా కార్యక్రమం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది.

ఈకార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. ఈ చిత్రాన్ని శ్రీవెంగమాంబ మూవీస్‌బ్యానర్‌పై అంజయ్య విరిగినేని, ఉషావిరిగినేని ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. కుంభమే ళాలో పూసలు అమ్మిన అమ్మాయి ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో స్టార్‌గా మారడం నిజంగా స్ఫూర్తిదాయకం. మోనాలిసా అందం,వినయంతోపాటు ఆమె జీవిత ప్రయాణం ఇప్పుడు యువతకు ఆదర్శంగా మారుతోంది.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215